(Dwaraka) https://t.me/telugudailynews

నమస్తే తెలంగాణ
సూర్యాపేట

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 17°

ఆదివారం 31, డిసెంబర్ 2017 | ntnews.com ntsuryapet.com | పేజీలు : 16





(Dwaraka) https://t.me/telugudailynews

విషపునీరు తాగి వ్యక్తి మృతి

కనగల్ : ఎలుకల మందు కలిసిన నీరు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లచ్చుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాజీగూడెంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కన్నెబోయిన రామలింగయ్య(70) తన ఇంట్లో ఎలుకలు చంపేందుకు మందు(విషం) తెచ్చి సజ్జాపై పెట్టాడు. ఎలుకలు ఆ మందు డబ్బాకు రంధ్రాలు చేయడంతో పాటు దానిని కదిలించడంతో అందులోని మందు కింద ఉన్న తాగునీటి బిందెలో పడింది. విషయం తెలియని అతని కోడలు గీత ఆ నీటితోనే చారు కాచింది. రామలింగయ్య ఉదయం తన కొడుకు, కోడలుతో కలిసి భోజనం చేసిన అనంతరం గొర్లను మేపడానికి గ్రామశివారులోకి తీసుకెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత అతడి పరిస్థితి విషమించడంతో గమనించిన సమీప పొలాల రైతులు స్థానికుల సహాయంతో నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అతని కుమారుడు, కోడలుకు మాత్రం ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
నల్గొండ శాఖ

అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన అనుబంధం - VII (a)

SARFAESI చట్టం, 2002 క్రింద అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ వివరించబడిన రుణగ్రహీత(లు)/తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల యొక్క స్వాధీనానికి సంబంధించి, దిగువ వివరించబడిన ఆస్తుల యొక్క కొనుగోలు కొరకు **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (APSFC)** యొక్క అధీకృత అధికారి ద్వారా ఆఫర్లు కోరబడుతున్నాయని సంబంధిత రుణగ్రహీతలు/తనఖాదారులు, వారి చట్టబద్ధమైన వారసులు/ప్రతినిధులతో సహా సాధారణ ప్రజలు మరియు సంబంధితులందరికీ ఇందుమూలముగా సమాచారమివ్వడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు టెండరు సహిత బిడ్ ప్రాతిపదికన బహిరంగ వేలం ద్వారా **"ఏది ఎక్కడ ఎలా ఉన్నదో ఆవిధంగా"** మరియు **"అక్కడ ఏమున్నదో ఆ ప్రకారంగా ప్రాతిపదికన"** దిగువ వివరించబడిన ఆస్తులను విక్రయించాలని నిర్ణయించడం జరిగినది:

రుణగ్రహీత/ హామీదారు	30-11-2017 నాటికి రుణబకాయి మొత్తం	ఆస్తి వివరణ	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది	రిజర్వు ధర	బయానా
1	2	3	4	5	6	7
1)M/s ఆగ్రో రైతు సేవా కేంద్రం డి.నం. 6-311/1, షాబూనగర్, MPDO ఆఫీస్ ఎదుట, మిర్యాలగూడ, నల్గొండ; ప్రొప్రయిటర్ : శ్రీమతి ధనావత్ విజయ	56,16,010	నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మున్సిపాలిటీ, సీతారామ్ పురం నివాస ప్రాంతం వద్ద గల 241.1/2 చ.గజాల విస్తీర్ణం, సర్వే నం. 973లోని డి.నం. 14-287/6 కలిగిన ఇంటిలో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్, సరిహద్దులు : తూర్పు : నాగలక్ష్మి భూమి, పడమర : ఆర్. పార్వతమ్మ ఇల్లు, ఉత్తరం : నాలా (వాగు) మరియు దక్షిణం : 18' రోడ్డు,	30-07-2014	13-10-2014	రూ. 10.89 లక్షలు	రూ. 1.20 లక్షలు
ఆస్తియజమాని : శ్రీ ధనావత్ ధూప్‌సింగ్ నాయక్ తండ్రి శ్రీ D. భిక్యా ఇం.నం. 19-726, ముత్తిరెడ్డికుంట, మిర్యాలగూడ		నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మున్సిపాలిటీ, ముత్తిరెడ్డి కుంట నివాస ప్రాంతం వద్ద గ సర్వే నం. 740లోని 478.33 చ.గజాల విస్తీర్ణం, ప్లాట్ నం. 7, బ్లాక్ నం. 19, డి.నం. 19-520 కలిగిన ఇంటి ప్లాట్‌లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్, సరిహద్దులు : తూర్పు : తులసి ఇల్లు, పడమర : శంకర్ ఇల్లు, ఉత్తరం : శ్రీనివాస రెడ్డి ఇల్లు, దక్షిణం : 24' రోడ్డు.	30-07-2014	13-10-2014	రూ. 30.15 లక్షలు	రూ. 3.35 లక్షలు
2)శ్రీ పాలకూరి నాగరాజు తండ్రి నారాయణ నివాసం : ఇం.నం. 4-69, కతల్‌గూడెం, నల్గొండ జిల్లా.; ఆస్తియజమాని : శ్రీమతి పాలకూరి పార్వతమ్మ భర్త నారాయణ, నివాసం : ఇం.నం. 4-69, కతల్‌గూడెం, నల్గొండ జిల్లా	39,70,607	శ్రీ పాలకూరి నాగరాజు తండ్రి నారాయణ & శ్రీ పాలకూరి సంతోష్ కుమార్ తండ్రి నారాయణలకు చెందివుండి నల్గొండ మండలం, జిల్లా, మామిళ్ళ గూడెం, (గ్రామం), గ్రీన్ సిటీ వద్ద గల సర్వే నం.లు 503, 503/ & 503/ ద్వారా కవర్ చేయబడి 306 చ.గజాల విస్తీర్ణం గల భూమి, ప్లాట్ నం. 57 & 58 కలిగిన భవనం. సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నం. 59 & 60, పడమర : 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం : శ్రీమతి P. పార్వతమ్మ భూమి, దక్షిణం : ప్లాట్ నం. 56; శ్రీమతి పాలకూరి పార్వతమ్మ భర్త నారాయణకు చెందివుండి నల్గొండ, మామిళ్ళ గూడెం (గ్రా), గ్రీన్ సిటీ వద్ద గల సర్వే నం. 503, 503/GH & 503/C ద్వారా కవర్ చేయబడి 140 చ. గజాలు=117.05 చ.మీటర్ల విస్తీర్ణం గల భూమి, ఖాళీ ఇంటి ప్లాట్ నం. 58 పార్ట్. సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నం. 59, పడమర : 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం : ఇతరుల భూమి & దక్షిణం : ప్లాట్ నం. 58 పార్ట్	19-12-2016	13-07-2017	రూ. 31.46 లక్షలు	రూ. 3.50 లక్షలు
3)M/s 100% ప్యూర్ ప్యాకేజ్ డ్రింకింగ్ వాటర్, డి.నం. 2-80, కుడకూడ (V &T). చివేమ్ల (మం)	51,13,452	నల్గొండ జిల్లా, SLBC, సాగర్ రోడ్ పార్ జూనియర్ కాలేజ్ దగ్గర, మామిళ్ళ గూడ (గ్రా), సర్వే నం. 494, ప్లాట్ నం.8 డి.నం. 3-75/1 (పాత)/4-83 (కొత్త)లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు : తూర్పు : దాత భూమి, పడమర : ఇతరుల భూమి, ఉత్తరం :100' వెడల్పు రోడ్డు, దక్షిణం : 20' వెడల్పు రోడ్డు	19-10-2015	01-03-2016	రూ. 30.07 లక్షలు	రూ. 3.34 లక్షలు
ఆస్తియజమాని : శ్రీ D. శ్రీలత భర్త సంపత్ కుమార్; ఆస్తియజమాని : శ్రీమతి ధరావత్ కమల భర్త చందా		నల్గొండ జిల్లా, సూర్యాపేట్ (మం), ఖమ్మం రోడ్, బీబిరాగ్ మాదారం (గ్రా), విజన్ స్కూల్ దగ్గర, సాయి పటేల్ కాలనీ, సర్వే నం. 283, డి.నం. 1-4-249/102/1/B14/3లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు : తూర్పు : లక్ష్మయ్య ప్లాట్, పడమర : 20' వెడల్పు రోడ్డు, ఉత్తరం : లక్ష్మయ్యప్లాట్, దక్షిణం : భిక్షంప్లాట్.	19-10-2015	01-03-2016	రూ. 15.76 లక్షలు	రూ. 1.75 లక్షలు

వేలం ప్రదేశం: ఆం.ప్ర. రాష్ట్ర ఆర్థిక సంస్థ, (APSFC), ఇం.నం. 6-1-99/7, బోయవాడ, రామగిరి, నల్గొండ -508001 వద్ద. టెలిఫోన్ నం : 08682-223322 & మొబైల్ నం : 9949358502.

టెండరు డాక్యుమెంట్ల స్వీకరణకు ఆఖరి తేది: 31-01-2018న మ. 3.00 గం.కు.

టెండర్లు తెరచు తేది,సమయం : 01-02-2018న మ. 3.00 గం.కు.

అమ్మకం యొక్క నియమ నిబంధనలు:

1) ఏవేని రుణభారాలు కలుపుకొని అసెట్స్ **"ఏది ఎక్కడ ఎలా ఉన్నదో ఆవిధంగా"** మరియు **"అక్కడ ఏమున్నదో ఆ ప్రకారంగా"** ప్రాతిపదికన విక్రయించడతాయి (కార్పొరేషన్ యొక్క పరిజ్ఞానం మేరకు సదరు అసెట్లపై ఎటువంటి రుణభారాలు లేవు).
2) ప్రతి టెండరుదారుడు విక్రయం యొక్క నియమ నిబంధనలను చదివి మరియు అంగీకరించినాడని భావించడం జరుగుతుంది. ఏవిధమైన కౌంటర్ ప్రతిపాదనలు లేదా వివిధ పద్ధతులలో సదరు మొత్తాల చెల్లింపు కుదరదు. అమ్మకం కొరకు నియమ నిబంధనలు టెండరుఫారంతోపాటుగా జతపరచబడినవి.
3) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ పేరున జాతీయ బ్యాంకు లేదా షెడ్యూలు బ్యాంకుపై తీయబడ్డ డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డరు ద్వారా నిర్దిష్ట బయానా (ఇఎండి) ద్వారా టెండరు ఫారం జతపరచబడి ఉండాలి. బయానా నిమిత్తం చెక్కు లేదా నగదు అంగీకరించబడదు.
4) సీల్డు టెండర్లను అధీకృత అధికారి, APSFC, నల్గొండ శాఖ వారికి దాఖలు చేయాలి.
5) రిజర్వు ధరకు దిగువన ఆస్తి విక్రయించబడదు.
6) **01-01-2018న ఉ.10.00 గంటలు మరియు మ. 3.00 గంటల మధ్య ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చు.**
7) సీల్డు టెండర్లు 01-02-2018న బోయవాడ, రామగిరి, నల్గొండ జిల్లా వద్ద గల మా శాఖ కార్యాలయం వద్ద తెరువబడతాయి మరియు టెండర్లు తెరిచిన తరువాత టెండరుదారుల మధ్య బిడ్డింగ్ నిర్వహించబడుతుంది.
8) వేలం నందు అత్యధిక బిడ్డును గుర్తించిన తరువాత, అత్యధిక బిడ్డరు మినహా మిగతా బిడ్డర్లద్వారా చెల్లించబడ్డ బయానా వాపసు చేయబడుతుంది. అమ్మకం నిర్ధారించబడినట్లయితే, మిగిలిన బిడ్ మొత్తాన్ని దిగువ తెలిపిన నియమ నిబంధనల ప్రకారం చెల్లించాలి.
(i) వేలం నిర్వహించబడిన ప్రదేశం వద్ద APSFC వారికి RTGS/DD/పే ఆర్డరు రూపంలో బిడ్ యొక్క 25% (బయానా కలిపి) అత్యధిక బిడ్డరు వెంటనే దరావతు చేయవల్సివుంటుంది.
(ii) మిగిలిన 75% మొత్తాన్ని అధీకృత అధికారికి అమ్మకం ధృవీకరణ యొక్క 15వ రోజున లేదా ఆలోగా లేదా పార్టీల మధ్య వ్రాతపూర్వకంగా ఒప్పందం చేసుకున్న విధంగా సదరు పొడిగించబడిన కాలంలోగా చెల్లించాలి.
9) ఒకవేళ నిర్దిష్ట కాలవ్యవధిలోగా 25% చెల్లించబడని ఎడల బయానా స్వాధీనపరచుకొనబడుతుంది. ఒకవేళ 25% చెల్లించిన తరువాత విక్రయ ధృవీకరణ యొక్క 15 రోజులలోగా లేదా పొడిగించబడిన కాలవ్యవధిలోగా మిగిలిన మొత్తం చెల్లించనిచో ఇదివరకే చెల్లించిన 25% బిడ్ మొత్తం స్వాధీన పరుచుకొనబడుతుంది. ఎగవేతకు పాల్పడిన అత్యధిక బిడ్డరు ఆస్తికి సంబంధించిన లేదా తరువాత విక్రయించబడిన దానికి సంబంధించిన మొత్తం యొక్క ఏదేని భాగం కొరకు క్లెయిములు అన్నింటినీ వదులుకోవలసి ఉంటుంది.
10) సదరు అమ్మకం అధీకృత అధికారి మరియు సెక్యూర్డు క్రెడిటార్ ధృవీకరణకు లోబడి ఉంటుంది.
11) ఎటువంటి కారణములు చెప్పకుండానే వేలం నందు ఏదేని బిడ్డును అంగీకరించు లేదా తిరస్కరించు హక్కు అధీకృత అధికారి కలిగి యుందురు మరియు ఈ విషయానికి సంబంధించి అధీకృత అధికారి నిర్ణయం తుది నిర్ణయంగా ఉంటుంది.
12) ఎటువంటి కారణం చూపకుండానే ఏ సమయంలోనైనా అమ్మకాన్ని రద్దుచేయు లేదా వాయిదావేయు హక్కు అధీకృత అధికారి కలిగి యుందురు.
13) ఒకవేళ నిర్దిష్ట పద్ధతిలో కార్పొరేషన్ వారికి పూర్తి బిడ్ మొత్తాన్ని చెల్లించినచో భూమి మరియు భవనం/మెషినరీ (బిడ్డరు యొక్క వ్యయం పై) కొరకు సఫలీకృత బిడ్డరు పేరున అధీకృత అధికారి ఒక అమ్మకం సర్టిఫికెట్టును జారీచేస్తారు మరియు ఆస్తిని అత్యధిక బిడ్డరుకు అధీకృత అధికారి అప్పగిస్తారు.
14) కవర్ చేయబడని ఇతర షరతుల కొరకు అధీకృత అధికారి నిర్ణయమే తుది నిర్ణయంగా ఉంటుంది.

తేది: 29-12-2017
ప్రదేశం : నల్గొండ

అధీకృత అధికారి
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
నల్గొండ శాఖ, 508001

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

- మరో ముగ్గురు ఉపాధ్యాయురాళ్లకు తీవ్రగాయాలు
- చింతపల్లి మండల పరిధిలో ఘటన



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు, ఇన్‌సెట్లో మృతుడు రమేష్(ఫైల్)

మాల్ : రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందగా, మరో ముగ్గురు ఉపాధ్యాయురాళ్లకు తీవ్రగాయాలైన సంఘటన చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లిరాంనగర్ గేట్ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ నాగభూషణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. అడవిదేవులపల్లికి చెందిన శ్రీరామ్ రమేష్(32) గత 3సంవత్సరాలుగా హైదరాబాద్‌లో నివాసముంటూ చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బోజ్యాతండా పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అలాగే సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం కొండాపూర్‌కు చెందిన రాధారాణి, గడ్డిపల్లికి చెందిన సుమతి, మర్రిగూడకు చెందిన సుమలత మండలంలోని తక్కెళ్లపల్లి, దేన్యాతండా పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఈ నలుగురు శనివారం హైదరాబాద్ నుంచి కారులో విధులకు హాజరయ్యేందుకు వస్తుండగా పోలేపల్లి గేట్ సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులోని నలుగురికి తీవ్రగాయాలు కావడంతో 108లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా శ్రీరామ్ రమేష్ మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



గుర్తుతెలియని మృతదేహం

చిట్యాల : గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మండలంలోని వట్టిమర్తి శివారులో గల దాబా వద్ద శనివారం చోటు చేసుకుంది. ఏఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వట్టిమర్తి శివారులోని దూమ్ పంజాబీ దాబా వద్ద శుక్రవారం రాత్రి సుమారు 40 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి శరీరంపై బ్లూ, వైట్ కలర్ డిజైన్ టీషర్టు, బ్లాక్ ప్యాంట్ ఉన్నాయని ఏఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వ్యక్తి అదృశ్యం



సరియా(ఫైల్)

గుర్రంపోడు : వ్యక్తి అదృశ్యం కావడంతో కేసు నమోదైన సంఘటన మండలంలోని జునుతల పంచాయతీ పరిధిలోని గాసీరాంతండాలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మెగావత్ సరియా ఈ నెల 26న పొలానికి వెళ్తున్నానని చెప్పి రాత్రి వరకు ఇంటికి తిరిగిరాలేదు. దీంతో కుటుంబసభ్యులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సరియా అన్న మెగవత్ దూల్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ క్రాంతికుమార్ తెలిపారు.

గొడ్డలితో వ్యక్తిపై దాడి

- తీవ్రగాయాలు

మేళ్లచెర్వు : గొడ్డలితో వ్యక్తిపై దాడి చేయండంతో తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని హేమ్లాతండ ఆవాసం కప్పలకుంటతండాలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కప్పలకుంటతండాకు చెందిన బాణోతు బాలు తండాకు చెందిన భూక్యా సుకాని పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ క్రమంలో తను కౌలుకు తీసుకున్న పొలంలో అదే తండాకు చెందిన గుగులోతు బాబు శనివారం కట్టెలు కొడుతుండగా బాలు అడ్డుకున్నాడు. దీంతో బాబు తన చేతిలోని గొడ్డలితో బాలుపై దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడి చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. బాలు సోదరుడి కుమారుడు బాణోతు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.



తీవ్రగాయాలతో బాలు

రెండు ఇళ్లు దగ్ధం



దగ్ధమైన ఇళ్లు

నాంపల్లి : ప్రమాదవశాత్తు రెండు ఇళ్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని సుంకిశాలలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుంకిశాలకు చెందిన నేతళ్ల లక్ష్మయ్య, ఎరుకల నరేష్‌కు చెందిన పూరిళ్లు శనివారం మధ్యాహ్న ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేసినప్పటికి దగ్ధమయ్యాయి. సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినలట్లు బాధితులు తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన మహిళ ఆచూకీ లభ్యం

- హౌసింగ్‌బోర్డుకు చెందిన ప్రమీళగా గుర్తింపు

మిర్యాలగూడ రూరల్ : స్థానిక రైల్వే స్టేషన్ పరిధిలోని 102 కిలోమీటర్ వద్ద వాటర్ ట్యాంక్ తండా సమీపంలో శుక్రవారం రాత్రి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన మహిళ అచూకీ లభ్యమైనట్లు రైల్వే పోలీసులు శనివారం తెలిపారు. స్థానిక హౌసింగ్ బోర్డుకు చెందిన గిన్నెరెడ్డి ప్రమీళగా గుర్తించామని, శారీరక సమస్యల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించామని పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

హాలియా, నమస్తే తెలంగాణ : హాలియా నుంచి ఇతర ప్రాంతాలకు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు శనివారం మండల కేంద్రంలో పట్టుకున్నారు. ఇసుకను తోలుకునేందుకు గాను హాలియా వరకు అనుమతి తీసుకుని, ఇక్కడికి కాకుండా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను, సరైన అనుమతి పత్రాలను చూపని మరో ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు హాలియా ఎస్‌ఐ బుడిగె సతీష్ తెలిపారు. ట్రాక్టర్లను రెవెన్యూ ఉన్నతాధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 17°

నమస్తే తెలంగాణ సూర్యాపేట

ఆదివారం 31, డిసెంబర్ 2017 ntnews.com ntsuryapet.com





నల్లగొండ జిల్లా మాల్‌లో మార్కెట్ గోదామును ప్రారంభిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి, నాయిని. చిత్రంలో ఎంపీ గుత్తా, జడ్పీ చైర్మన్ బాలూనాయక్ తదితరులు

- కాంగ్రెస్ నేతలవి అవకాశవాద రాజకీయాలు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం.. జానా, ఉత్తమ్‌కు సవాల్
- మరో వారంలో పూర్తిస్థాయిలో భూసేకరణ పరిహారం చెల్లింపు
- పొగిళ్ల, నంభాపురం ఎత్తిపోతల ఏర్పాటుకు కృషి
- అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు హరీశ్‌రావు, నాయిని, జగదీష్‌రెడ్డి

– మధ్యపేజీలో..

డిండి ఎత్తిపోతలతో..

ఫ్లోరైడ్‌కు చరమగీతం

డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఫ్లోరైడ్‌కు చరమగీతం పాడుతాం. ఒక్క నియోజకవర్గంలోనే ఎక్కువ రిజర్వాయర్లు ఉన్నది దేవరకొండలోనే. రాష్ట్రంలోనే అత్యధిక నీటి నిల్వ ఉన్న ప్రాంతంగా దేవరకొండ కూడా నిలుస్తుంది. గిరిజన భూములను సస్యశ్యామలం చేసే పొగిళ్ల, నంభాపురం ఎత్తిపోతల ఏర్పాటుకు కృషిచేస్తాం. డిండి ఎత్తిపోతల పథకంలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పరిహారం నిధులను జనవరి మొదటి వారంలో విడుదల చేస్తాం. ముంపునకు గురవుతున్న ఆవాసాలకు చెందిన పునరావాస బాధితులను ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఆదుకుంటామని మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి హామీ ఇచ్చారు. శనివారం దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీల కతీతంగా అభివృద్ధి చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని.. నిధుల కేటాయింపు విషయంలో చర్చకు సిద్ధమా అని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ప్రతిపక్ష నేత జానారెడ్డికి వారు సవాల్ విసిరారు.

–దేవరకొండ, నమస్తేతెలంగాణ



సభకు హాజరైన ప్రజలు

- 2017లో సీఎం కేసీఆర్ వరాలు.. పేటకు హారాలు..
- మంత్రి జగదీష్‌రెడ్డి నూతన ఆవిష్కరణలు
- సమృద్ధిగా వర్షాలు... పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు
- ఘనంగా వీడ్కోలు పలికేందుకు సిద్ధమైన ప్రజలు

2017 యాది



చివ్వెంల మండలం చందుపట్లలో నల్లాను తిప్పి మిషన్ భగీరథ పనులు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, పక్కన మంత్రి జగదీష్‌రెడ్డి(ఫైల్)

మధురానుభూతిలో..

నేటితో అనుబంధం వీడనున్న 2017 సంవత్సరం జిల్లా ప్రజలకు అన్ని అంశాలలో మధురానుభూతి, సంతోషాన్ని మిగిల్చనుంది. ఈ ఏడాదిని జిల్లా ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారు. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నేతృత్వంలో ఎన్నో నూతన ఆవిష్కరణలు జరిగాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా కోట్లాది రూపాయల వరాలు ఇచ్చారు. యాదవులకు గొర్రెల పంపిణీ, 24గంటల విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా 400 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభం, 90ఏళ్ల తరువాత భూ రికార్డుల ప్రక్షాళన, మూసీ, శ్రీరాంసాగర్ కాల్వల ఆధునీకరణకు నిధులు మంజూరు చేశారు. అత్యాధునికంగా దవాఖానలు, పీహెచ్‌సీలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలను తీర్చిదిద్దడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి స్కోచ్ అవార్డులు దక్కడం, సూర్యాపేట మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు.. ఇలా ప్రతి రంగంలో జిల్లా ప్రజలకు మధురానుభూతిని మిగిల్చిన 2017 సంవత్సరానికి నేడు జిల్లా ప్రజలు ఘనంగా వీడుకోలు పలకనున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు సైతం చేసుకుంటున్నారు.

– సూర్యాపేట, నమస్తే తెలంగాణ ప్రతినిధి

7లో..

తాగి రోడ్డెక్కితే.. కిక్కు దిగాల్సిందే

- నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల నిఘా
- రాత్రి 10 గంటల నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- జిల్లావ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో స్పెషల్ డ్రైవ్

వివరాలు 7లో...

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అద్భుతం

- పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు దేశానికే ఆదర్శం
- అంగన్‌వాడీ కేంద్రాలు ప్లేస్కూళ్లను తలపిస్తున్నాయి
- పీహెచ్‌సీలలో కార్పొరేట్‌స్థాయి వసతులు భేష్
- జిల్లాలో పర్యటించిన కేంద్రగ్రామీణాభివృద్ధి శాఖ అడిషనల్ సెక్రటరీ రాజీవ్ రంజన్ మిశ్రా

వివరాలు 16లో...



జిల్లా కేంద్రంలోని గొల్లబజారులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలిస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అడిషనల్ సెక్రటరీ రాజీవ్ రంజన్ మిశ్రా

(Dwaraka) https://t.me/telugudailynews

తెలంగాణ జాగృతిలో పలువురి చేరికలు



జాగృతిలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతిస్తున్న సతీష్‌రెడ్డి

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : మండలకేంద్రంలో తెలంగాణ జాగృతి యువజన విభాగం జిల్లా కో-కన్వీనర్ సతీష్‌రెడ్డి సమక్షంలో శనివారం పలువురు యువకులు తెలంగాణ జాగృతి లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీ వ్‌సాగర్ నిర్వహిస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలకు ఆకర్షితులై యువకులు, విద్యార్థులు తెలంగాణ జాగృతిలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆసంఘం విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ గఫార్, రాజీవ్, మల్లేష్, రవి, అనిల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎంపీపీ

అర్వపల్లి : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎం పీపీ దావుల మనీషావీరప్రసాద్ అన్నారు. శనివారం ఆమె మం డలకేంద్రంలోని విద్యుత్‌కేం ద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లా డారు. దేశంలో ఎక్కడా లేనివి ధంగా రాష్ట్రంలో వ్యవసాయా నికి 24గంటల నాణ్యమైన వి ద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో కరెంటు ఎప్పుడు వచ్చేదో ఎప్పుడు పోయేదో తెలియని దుస్థితి ఉండే దని టీఆర్ఎస్ అధికారం చేపట్టిన తర్వాత ఆదుస్థి తికి చరమగీతం పాడామని తెలిపారు. రైతులు తమకు అవసరం మేరకు మాత్రమే విద్యుత్‌ను విని యోగించుకుని పొదుపు చేసుకోవాలని సూచిం చారు. అలాగే తమ వ్యవసాయ మో టార్లకు గతంలో అమర్చుకున్న ఆటో మేటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొల గించి సహకరించాలని కోరారు. ప్ర భుత్వం చేపడ్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఖరీఫ్ నుంచి పెట్టుబడులకు ప్రతి ఎకరాకు రూ.8వే లను రైతుల ఖాతాల్లో జమచేయనున్న ట్లు తెలిపారు. ప్రతి రైతు బంగారు తె లంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ ఉమామహేశ్వర్, సబ్ ఇంజినీర్ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు దావుల వీరప్ర సాద్, సిబ్బంది రామకృష్ణ, కిష్టయ్య, వెంకన్న, రాములు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ మనీష

సీఎం సహాయ నిధి పేదలకు వరం : సైదులు

తుంగతుర్తి : సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని టీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు గుడిపాటి సైదులు అన్నారు. మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామా నికి చెందిన చింతకుంట్ల వెంకన్న అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందాడు. ఆర్థిక సాయం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకా రంతో మంజూరైన రూ.24వేల చెక్కును తుంగతుర్తిలోని ఎమ్మెల్యే నివాసంలో సైదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నమాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీఆ ర్ఎస్ జిల్లా నాయకులు ఒరుగంటి సత్యనారాయణ, దాయం విక్రంరెడ్డి, తాటి కొండ సీతయ్య, ఆలయ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, గుండగాని రాములు గౌడ్, భాస్కర్, నల్లు రాంచంద్రారెడ్డి, ఎల్లబోయిన భిక్షం, ఉపసర్పంచ్ బీర పూల నారాయణ, టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు గునగంటి సంతోష్, గోపగాని రమేష్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



వెంకన్నకు చెక్కు అందజేస్తున్న టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సైదులు



వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

వెంకన్న కుటుంబానికి పరామర్శ

నూతనకల్ : మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మాదాసు వెంకన్న(51) అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం టీఆ ర్ఎస్ మండలాధ్యక్షుడు కందాల దామోదర్‌రెడ్డి వెంకన్న కుటుంబ సభ్యు లను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎల్మినేటి కృష్ణప్ర శాంత్, గోరుగంటి మోహన్‌రావు, పన్నాల సైదిరెడ్డి, రవి, సైదులు, వెంకన్న, రమేష్, సుభాష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సభకు తరలిన నాయకులు



హైదరాబాద్ సభకు తరలివెళ్తున్న విద్యార్థి సంఘం నాయకులు

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : హైదరాబాద్‌లో జరిగే బీసీ విద్యార్థి మహాగర్జన సభకు మండలకేంద్రం నుంచి శనివారం బీసీ విద్యార్థి సంఘం నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారంకోసం ఈ సభను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. తరలివెళ్లినవారిలో విద్యార్థి సంఘం నాయకులు చక్రపాణి, ఉప్ప లయ్య, లక్ష్మయ్య, మహేష్, శ్యాం, శ్రీకాంత్, ఉపేందర్, తరుణ్, మోహన్, తదిత రులున్నారు.



కేక్‌కట్ చేస్తున్న వీరమల్లుగౌడ్

'డీఆర్ఆర్ఎం'లో నూతన సంవత్సర వేడుకలు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని డీఆర్ఆర్ఎం పా ఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరమల్లుగౌడ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎక్కువ మార్కులు రావ డా నికి ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని కో రారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీహరి, అంజయ్య, రమేష్, లింగమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ సేవలో రాణించాలి : కోటాచలం

తుంగతుర్తి : ఉద్యో గ విరమణ పొందిన వారు సమా జసేవలో రా ణించాలని జిల్లా వ్యాధి నిరోధక అధికా రి డాక్టర్ కోటాచలం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖా నలో హెల్త్‌అసిస్టెం ట్‌గా పని చేస్తున్న వినోద ఉద్యోగ విరమణ సందర్భంగా శాలు వా, గజమాలతో ఆమెను ఆరోగ్య సిబ్బంది, డాక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ప్రభుత్వ డాక్టర్లు డాక్టర్ కృష్ణ నాయక్, శివప్రసాద్, బిచ్చునాయక్, సము ద్రాల సూరి, నర్సయ్య, యాదగిరి, నర్సిం హాచారి, భారతి, దేవేంద్ర, సుజాత తదిత రులు పాల్గొన్నారు.



వినోదను సన్మానిస్తున్న డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

సేల్స్ రిప్రజెంటేటివ్ కావలెను
శ్రీ కనకదుర్గ శానిటరీ, హార్డ్‌వేర్, పెయింట్స్ & ఎలక్ట్రికల్స్, K.K Road Suryapet. గమనిక : వేతనం రూ. 10,000/- వరకు ఇవ్వబడును. సెల్ : 9912443533
NLG_184370

ప్లాట్లు అమ్మబడును
నల్లగొండ టౌన్ రవీంద్ర నగర్‌లో 200చ.గ. E/P & 300 చ.గ. N/P, వివేకానంద నగర్‌లో 250చ.గ. S/P, అద్దంకి బైపాస్‌లో 533 చ.గ. మరియు 100 చ.గ. కమర్షియల్ ప్లాట్లు అమ్మబడును సం॥ప్ర. సెల్ : 9700290206
NLG_

DIRECT FINAL YEAR
★Spot admissions Exams in March Degree / P.G. / Diploma ఇగ్రి / మైనింగ్ / B.Tech (All) M.Tech/MBA / D.Ed. /B.Ped/M.Phil/Ph.D పూర్తి UGC-Valid for all govt. jobs & Pvt. Cell: 9959068816, 9494622053. WGL.
NTW-187502

FLAT FOR SALE
★నాగోల్ బండ్లగూడెం 200 Ft, మెయిన్ రోడ్ ఆనుకొని 2BHK ఇండిపెండెంట్ హౌస్ కేవలం 26 లక్షలకే, ఫ్లాట్‌కేసర్‌లో 33 లక్షలకే ప్రధానమంత్రి ఆవాస్ యోజన, 2.50 లక్షల సబ్సిడీ, 80% బ్యాంక్‌లోన్, 9666522029 KMM-

అర్జెంటుగా కావలెను
★మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో॥ ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189820

OLD AGE HOME
★శ్రీ క్రిష్ణ ఓల్డ్‌ఏజ్ హోం నందు వృద్ధుల సేవ చేయుటకు స్త్రీ/పు॥లు కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. సంప్రదించగలరు Hyd. Ph: 9666888934/ 9666888932
NT-194982

WANTED
★Wanted District wise Commission Agents to promote Surgical Disposables and Diaper and hand rubs. Viva Medicals. Ph:8977561234.
NT-195119

భూమి కావలెను
భువనగిరి చుట్టుప్రక్కల 10 కి.మీ. పరిధిలో భువనగిరి మరియు చిట్యాల రోడ్‌లో కనీసం 40 Ft. రోడ్ గల సెకండ్ బిట్ అయిన పర్వాలేదు.
5 నుండి 10 ఎకరాల భూమి కావలెను
79894 21064

PLOT FOR SALE
1750 Sq yards, 159 feet, Road side main Road, CHARLAPALLY, NALGONDA Land mark old Petrol Bunk
Call: 9951972222

WANTED
★జాబ్ గ్యారంటీ: మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడర్స్, ఇన్‌వార్డ్స్, జీ: 18,000/- - 24,000/- రూం+భో॥ ఫ్రీ Age: 18-35, 5th, డిగ్రీ. Ph: 9703417043/ 8367642170
NT-174

DTCP APPROVED PLOTS
★ New Launching DTCP Approved Plots Near Yadagirigutta 150 Sq.yds 4,50,000/- Rs Only, this offer outrate customers only. For details & site visit Whatsaap -9032878926
NT-176892

WANTED
★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675.
NT-195426

PLOTS FOR SALE
★ "ప్రత్యేక ఆఫర్" క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ॥ 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువలో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907.
NT-195427

SERVICES
★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822
NT-189822

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

ఆగని అక్రమ తవ్వకాలు..?

- ప్రభుత్వ భూములు, గుట్టలు, చెరువులే టార్గెట్
- రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- సొమ్ము చేసుకుంటున్న దళారులు
- పట్టించుకోని అధికారులు

చివ్వెంల : మండలంలోని పలు గ్రామాలు, ఆవాస గ్రామాలు, తండాల్లో నిత్యం ఏదో ఒక గ్రామ శివారులో జేసీబీల సహాయంతో మట్టి తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులకు తెలిసినా ప్రశ్నించకపోవడంతో పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఈ ప్రక్రియ నిత్యం కొనసాగుతుంది. మండల కేంద్రంతోపాటు దురాజ్‌పల్లి, తిమ్మాపురం, మోదిన్‌పూరం, వల్లభాపురం, తిరుమలగిరి, గుంజలూరు గ్రామాల్లో నిత్యం తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా నూతన వెంచర్లకు ఇంటి నిర్మాణానికి తవ్వకాల ద్వారా మట్టిని తరలిస్తున్నారు.


వల్లభాపురం శివారులో మట్టిని తవ్వుతున్న జేసీబీ

ఇష్టానుసారంగా...

మట్టి మాఫియా, దళారులు చెరువులు, గుట్టలు ప్రభుత్వ భూములను టార్గెట్ చేసుకొని సొమ్ము కూడగట్టు కోవడమే కాకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు జరపడంతో లోతైన గుంటలు ఏర్పడుతున్నాయి. వర్షాకాలంలో వర్షపు నీటితో నిండి ఉండడంతో పశువులు, మనుషులు గమనించక జారి పడే అవకాశం ఉంది. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగిన సందర్భాలూ ఉన్నాయి. పశువుల కాపర్లు సైతం గమనించ కపోవడంతో గాయాల బారిన పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


దురాజ్‌పల్లి శివారులో మట్టిని తవ్వుతున్న జేసీబీ

ప్రభుత్వ భూములను కాపాడాలి



ప్రభుత్వ భూములు, చెరువులు, గుట్టలు టార్గెట్ చేసి తవ్వకాలు చేపడుతున్న దళారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలి. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే దళారులు రెచ్చిపోయి మట్టిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మట్టి తరలింపును అడ్డుకుని దళారులపై చర్యలు తీసకోవాలి.
– కాంపాటి రాజు, వల్లభాపురం

రేపటి నుంచి ధ్యాన శిక్షణ తరగతులు

బొడ్రాయిబజార్ : నూతన సంవత్సరంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో జనవరి 1, 2, 3వ తేదీల్లో మూడు రోజులపాటు ధ్యాన ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎస్.గోవర్ధనగిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని శ్రీశ్రీనగర్ శ్రీరామచంద్రమిషన్, తాళ్లగడ్డలోని హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్, శ్రీనగర్ కాలనీలోని సెంటర్లలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఒక క్లాస్ 45నిమిషాల పాటు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. వివరాలకు సెల్ నెం.9866501561, 9866935526, 9985134918లకు సంప్రదించాలన్నారు.

రాత్రి 10గంటల తరువాత డ్రంక్‌అండ్‌డ్రైవ్ చేస్తే చర్యలు : ఎస్ఐ

పెన్‌పహాడ్ : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా యువత డిసెంబర్31న రాత్రి 10గంటలు దాటిన తరువాత డ్రంకెన్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కేటీ మల్లేష్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డుపైకి వస్తే జరిమానా, వాహనం సీజ్‌తోపాటు లైసెన్స్ రద్దు చేయనున్నట్లు తెలిపారు. రాత్రి వేళలో యువత ఆరుబయట, అక్రమ సిట్టింగ్‌లో పాల్గొని మద్యం సేవించి గొడవలకు పాల్పడితే కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలే తప్పా శుభాకాంక్షలు తెలుపుకోవడానికి తప్పతాగి బైకులపై వెళ్లొదని సూచించారు.

టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల కమిటీ


మాధవరెడ్డి

ఆత్మకూర్.ఎస్ : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు మన్నూరి నాగన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంచర్ల మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, కోశాధికారిగా ఖాసీంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్, గునగంటి నర్సింహారావు, దేవయ్య, సోమయ్య, శ్రీను, రామకృష్ణ, చౌదరిరెడ్డి తదితరులు ఉన్నారు.


హైదరాబాద్ వెళ్తున్న బీసీ విద్యార్థి సంఘాల నాయకుల వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న నర్సింహ

బీసీ విద్యార్థి గర్జనకు తరలిన నాయకులు

బొడ్రాయిబజార్ : హైదరాబాద్‌లో నిర్వహించే బీసీ విద్యార్థి గర్జనకు సూర్యాపేట నుంచి బీసీ సంక్షేమ, విద్యార్థి సంఘాల నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద వాహనాలను జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నర్సింహ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఏకమై రాజ్యాధికార దిశలో ప్రయనించాలన్నారు. అలాగే బీసీ విద్యార్థులకు ర్యాంలకుతో నిమిత్తం లేకుండా ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం బీసీ విద్యార్థులకు ఫ్రీ అడ్మిషన్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మధు, భాస్కర్, వీరాచారి, సంపత్, డేవిడ్, ఎంపీటీసీ వెంకన్న, మధు, లింగస్వామి, నగేష్, సోమేష్, నరేష్ పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో ముగ్గుల పోటీలు

బొడ్రాయిబజార్ : జిల్లా కేంద్రంలోని జీఆర్ వివేకవాణి పాఠశాలలో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ 2017 సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గానం, నృత్యం, రంగోలి పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గుడిమళ్ల సంతోష్‌శర్మ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఎంటీ పాఠశాలలో...

పట్టణంలోని ఎస్ఎంటీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో శనివారం ట్రెడిషనల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ కుల వృత్తుల వేషాధారణలతో అలరించారు. కార్యక్రమంలో నవోదయ విద్యాసంస్థల చైర్మన్ మారం లింగారెడ్డి, ప్రిన్సిపాల్ పగడాల శ్రీలత, ఉపాధ్యాయులు కిషోర్, కృష్ణ, జె.మంగ్య, సీహెచ్.సంధ్య, పి.మౌనిక, ఎం.స్వాతి, వాసవి, జ్యోతి, శ్రావ్య, ఎండీ యాస్మీన్, శ్రీనివాస్‌రావు, మల్లయ్య, నీలమ్మ పాల్గొన్నారు.


వివేకవాణి పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

మంత్రులను సన్మానించిన టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి 'ఎర్నేని'

కోదాడ, నమస్తే తెలంగాణ : దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, హోం మంత్రి నాయిని నర్సింహరెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. నక్కలగండి ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయా మంత్రులను టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల టీఆర్ఎస్ బాధ్యుడు ఎర్నేని వెంకటరత్నంబాబు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. దేవరకొండ నియోజకవర్గ బాధ్యుడిగా తొలిసారి హాజరైన ఎర్నేని బాబును మంత్రి హరీశ్‌రావు సన్మానించారు. ఆయన వెంట కోదాడ టీఆర్ఎస్ నాయకులు గట్ల కోటేశ్వరరావు, రాయపూడి వెంకటనారాయణ, పట్టణ నాయకులు మేకపోతుల సత్యనారాయణ, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.


హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న వెంకటరత్నం

దోబీఘాట్ల నిర్మాణానికి స్థల పరిశీలన చేయడంపై హర్షం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రజక సంఘం నాయకులు

బొడ్రాయిబజార్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దులచెరువు పక్కన మోడ్రన్ దోబీఘాట్ల నిర్మాణానికి స్థల పరిశీలన చేయడంపై రజక చాకిరేవు అభివృద్ధి కార్యచరణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్దుల వెంకన్న, కార్యదర్శి చేకూరి రాము, జిల్లా అధ్యక్షుడు అన్నెపర్తి రాజేష్ మంత్రి జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో రజక కమ్యూనిటీ హాల్, అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీశైలం, లింగయ్య, ప్రవీణ్, సైదులు, వీరయ్య, వీరన్న, సత్యం, వెంకన్న, నర్సయ్య, వీరయ్య పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి : ఎస్ఐ

మునగాల : ప్రమాదాల్లో గాయపడిన వారికి, రక్తం తక్కువ ఉండి ప్రాణాలు కోల్పోయ్యే వారికి రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్ఐ నగేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో తంగెళ్ల మహేష్ మె మోరియల్ సౌజన్యంతో సూర్యాపేట రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో కోట్ల జనాభా ఉండికూడారక్త దానం చేసే దాతలు ముందుకు రాకా చాలా మంది మృత్యువాతప డుతుండడం దురదృష్టకరమన్నా రు. కార్యక్రమంలో నాయకులు కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు వీరబాబు, డాక్టర్ ఆంజనేయులు, స్టాఫ్‌నర్సు శశికళ, మెమోరియల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'అనురాగ్'లో 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్'పై వర్క్‌షాప్

అనంతగిరి : అనురాగ్ కళాశాల సీఎస్ఈ విభాగ విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై శనివారం వర్క్‌షాపును నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన లీప్ రోబోట్స్ ప్రతినిధులు రూపక్, చంద్రకుమార్ విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. శిక్షణలో భాగంగా 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్', డెమో, ఆర్కిటెక్చర్, ఉపయోగాలు, అప్లికేషన్లు, బ్లాంక్, థింగ్‌స్పీక్ క్లౌడ్ కనెక్టివిటీ వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ శివప్రసాదరావు మాట్లాడుతూ వర్క్‌షాపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణలో సీఎస్ఈ విభాగాధిపతి శ్రీనివాసరావు, టీపీఓ విద్యాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

'పేట' కోర్టుల ఆవరణలో స్వచ్ఛ సర్వేక్షణ్


కోర్టు ఆవరణను చీపుర్లతో శుభ్రం చేస్తున్న న్యాయమూర్తులు, చైర్‌పర్సన్ ప్రవలిక

సూర్యాపేటలీగల్ : స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో భాగంగా మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టుల ఆవరణలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పించి అనంతరం కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి షేక్ రజాక్ ఉజ్ జమ, సీనియర్ సివిల్ జడ్జి శారదాదేవి, జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్, స్పెషల్ మెజిస్ట్రేట్ నరసింహాచార్యులతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవలికాప్రకాష్, కమిషనర్ ఎన్.శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్-స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలతో పట్టణం పరిశుభ్రంగా ఉండి గత సంవత్సరంలో స్వచ్ఛ సర్వేక్షణ్-2017 జాతీయ అవార్డు స్వీకరించిందన్నారు. ప్రస్తుత సంవత్సరం కూడా మెరుగైన ర్యాంకు సాధించేందుకు పట్టణంలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే పారిశుధ్య పనులకు సంబంధించిన సత్వర పరిష్కారానికి గూగుల్ ప్లే స్టోర్ నుంచి స్వచ్ఛతా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సమస్యలను ఫోటోల ద్వారా తెలియజేసే క్రమంలో వాటిని నిర్ధేశిత సమయంలోపు మున్సిపల్ వారు పరిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా యాప్ డౌన్‌లోడ్‌కు సంబంధించి న్యాయవాదులకు, న్యాయస్థాన కార్యాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుడిపూరి వెంకటేశ్వర్‌రావు, జనరల్ సెక్రెటరీ కొంపెల్లి లింగయ్య, డి.మల్లయ్య, కె.సతీష్‌కుమార్, డి.శ్రీనివాస్‌నాయుడు, ఎన్.లక్ష్మీకాంత్, జి.రమాదేవి, బి.నాగరాజు, సీహెచ్.చిరంజీవి, ఆర్.యాదగిరి, జి.శ్రీనివాస్, జె.శశిధర్, జి.అశోక్, ఆకుల లవకుశ, బాణాల విజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాస్టర్ ట్రైనీ గోపారపు రాజు పాల్గొన్నారు.


పబ్లిక్ క్లబ్ డైరీని ఆవిష్కరిస్తున్న క్లబ్ సెక్రటరీ గన్నారెడ్డి, సభ్యులు

మంత్రి సహకారంతో పబ్లిక్ క్లబ్‌ను తీర్చిదిద్దుతాం : సెక్రటరీ గన్నారెడ్డి

కుడకుడరోడ్డు : 2018 నూతన ఏడాది నుంచి పబ్లిక్‌క్లబ్‌లో వినూత్న కార్యక్రమాలతో అన్ని రంగాల ప్రజలు సందర్శించేలా రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని క్లబ్ సెక్రటరీ కట్కూరి గన్నారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్‌క్లబ్‌లో సంబంధిత డైరిని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాజకీయ, కులమతాలకతీతంగా అందరూ వినియోగించుకునే విధంగా క్లబ్ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆడిటోరియంలో మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా అందరిని కలుపుకుంటూ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ సజావుగా నిర్వహణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శనగాని రాంబాబుగౌడ్, పెద్దిరెడ్డి గణేష్, ఉప్పల సంపత్‌కుమార్, పుట్టా కిషోర్, సత్యం, అర్జున్‌రావు, గోపాల్‌రావు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి : ఎంపీపీ లక్ష్మి


పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న ఎంపీపీ లక్ష్మి

ఆత్మకూర్.ఎస్ : మండలంలోని మూగ జీవాలకు గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని ఎంపీపీ లక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పశు వైద్యశాలలో మూగ జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ జనవరి 2న నశింపేట, తుమ్మలపెన్‌పహాడ్, 3న దాచారం, శెట్టిగూడెం, 5న ఏనుబాముల, ముక్కుడుదేవులపల్లి, 6న పాతసూర్యాపేట, మిడతనపల్లి, 7న నెమ్మికల్, బొప్పారం, 8న పాతర్లపహాడ్, మక్తాకొత్తగూడెం, 9న ఇస్తాళాపురం, ఏపూరు, 11న కందగట్ల, 12న రామన్నగూడెం, 13న గట్టికల్ గ్రామాల్లో పశువులకు టీకాలు వేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పశువుల, గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గిలకత్తుల పూలమ్మ, పశు వైద్య సిబ్బంది విజయ్‌కుమారి, హమ్మద్, సుభద్ర, అనిత, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సంక్షిప్తం...

సూర్యాపేటటౌన్ : కాంగ్రెస్ వాణిజ్యసెల్ జిల్లా చైర్మన్‌గా సూర్యాపేటకు చెందిన కక్కిరేణి శ్రీనివాస్‌కు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను పలువురు ఆ పార్టీ సీనియర్ నాయకులు అభినందించారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వేణారెడ్డి, వెంకన్న, భాస్కర్, స్వామినాయుడు, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నావత్ వంశీ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో అశోక్, మణికంఠ, సాయికుమార్, వినయ్, పవన్, నరేందర్, అభి, ప్రశాంత్, ఝాన్సీ, శ్రీలత, అనూష పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : ఎస్టీ, ఎస్సీ, బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జనవరి 3న నిర్వహించే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్త్యా వెంకటేష్‌నాయక్ కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన, దళిత వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్‌పోస్టులు విడుదల చేసి ఎస్సీ, ఎస్టీ కోచింగ్ సెంటర్లను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఎస్సీ హాస్టల్‌లో దుప్పట్లకు బదులుగా రగ్గులను అందించాలన్నారు. సమావేశంలో ప్రదీప్‌కుమార్, సురేష్‌కుమార్, నర్సింహ, కిషన్, చంటి పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట పట్టాలు చూపిస్తున్న లబ్ధిదారులు

'మా భూమి మాకే కేటాయించాలి'

చివ్వెంల : ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలను మాకే కేటాయించాలని మాజీ ఎంపీపీ వీరన్ననాయక్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సూర్యానాయక్‌తండా వాసులతో కలిసి రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. 1983 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మండల కేంద్ర ఆవాసం సూర్యానాయక్‌తండాలో ఉంటున్న బలహీన వర్గాల వారికి సర్వే నెంబర్ 570లో 4ఎకరాల 18గుంటల 54మందికి కేటాయించారు. ఆర్థిక పరిస్థితి, ఇండ్ల నిర్మాణం చేసుకునే స్థోమత లేకపోవడంతో నిర్మాణం చేసుకోలేకపోయామని తెలిపారు. అధికారులు ఆదే భూమిని మార్కెట్ శాఖ నిర్మించనున్న గౌడోన్లకు కేటాయించారని, అధికారులు స్వాధీనం పర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మా యందు దయ ఉంచి మా స్థలాన్ని మాకే కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ధరావత్ సైదానాయక్, వాల్యా, భిక్షం, సూర్య, బీమా, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి : సర్పంచ్ వెంకన్న


మాట్లాడుతున్న సర్పంచ్ వెంకన్న

సూర్యాపేటరూరల్ : టీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎర్కారం గ్రామ సర్పంచ్ ఒంటెద్దు వెంకన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్కారంలో గ్రామాభివృద్ధిపై గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతంలోని ఏ ఒక్క గ్రామం అభివృద్ధి చెందలేదన్నారు. జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి జగదీష్‌రెడ్డి పాలనలో సూర్యాపేట మండలంలోని ప్రతి గ్రామం అన్నివిధాల అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాలను అభివృద్ధి చేస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిలకు ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పాముల హనుమంతు, పంచాయతీ కార్యదర్శి నవీన్, నాయకులు ఎల్క నారాయణ, మోదాల జానయ్య, చింతలపాటి మధు, గ్రామజ్యోతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


విజయప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

'విజయప్రసాద్ సేవలు మరువలేనివి'

సూర్యాపేటఅర్బన్ : పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 32ఏళ్లుగా వృత్తి విద్యా ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న విజయప్రసాద్ సేవలు మరువలేనివని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులిచింతల జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం ఉద్యోగ విరమణ పొందుతున్న విజయప్రసాద్‌కు ఏర్పాటు చేసిన సన్మానసభలో పాల్గొని ఆయన మాట్లాడారు. సర్వీస్ మొత్తం ఒకే పాఠశాలలో పని చేస్తూ ఎంతోమంది విద్యార్థులకు గురువుగా మారాడన్నారు. విద్యార్థులతో కలిసి మెలిసి పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ సునీత, ఉపాధ్యాయులు భిక్షం, బసవయ్య, ఉపేందర్, సురేందర్‌రెడ్డి, శకుంతల, సంధ్యారాణి, కృష్ణవేణి, గోపాలరావు రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'నూతన' సంబురాలు మితిమీరితే చర్యలు

- వాహనదారులకు అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ నాగేశ్వర్‌రావు

కుడకుడరోడ్డు : 2018 నూతన ఏడాదిలో అడుగిడుతున్న తరుణంలో 31న రాత్రి వేడుకలు మితిమీరకుండా, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ప్రశాంత వాతావరణలో కుటుంబ సభ్యులతో కలిసి సంబురాలు నిర్వహించుకోవాలని డీఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట వాహనదారులకు, ప్రజలకు 31, నూతన సంవత్సర వేడుకల్లో పాటించాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను పంచుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి 10గంటల నుంచి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మద్యం మతులో పట్టుబడితే జరిమానాతోపాటు వాహనాలు సీజ్ చేయడం, లైసెన్స్‌లు రద్దు చేయడం, బైండోవర్ వంటి చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. మద్యం దుకాణాలు సమయపాలన పాటించాలన్నారు. డీజే, మైకులు, పటాకులు నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. వేడుకల్లో ఎలాంటి అపశృతులు జరుగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్ మఫ్టీటీమ్ ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలతో పూర్తి నిఘా ఏర్పాటు చేశామన్నారు.


కేక్ కట్ చేస్తున్న డీఎస్పీ నాగేశ్వర్‌రావు, సీఐ శివశంకర్


కరపత్రాలతో ప్రచారం చేస్తున్న డీఎస్పీ నాగేశ్వర్‌రావు, సీఐ

పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ముందస్తు వేడుకలు

కుడకుడరోడ్డు : జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఒకరోజు ముందుగానే నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపి ఆయన మాట్లాడారు. డిసెంబర్-31తోపాటు జనవరి 1న పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయి విధుల్లో పాల్గొంటుండడంతో వేడుకలను ముందుగానే జరుపుకున్నామన్నారు. డివిజన్‌స్థాయి అన్ని రంగాల ప్రజలకు పోలీసు అధికారులకు, సిబ్బందికి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్‌ఐలు క్రాంతికుమార్, డానియేల్‌కుమార్, సంతోష్‌కుమార్, జానకిరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

మధురానుభూతిలో...

- సీఎం కేసీఆర్ వరాలు.. పేటకు హారాలు
- 2017లో మంత్రి జగదీష్‌రెడ్డి నూతన ఆవిష్కరణలు
- సమృద్ధిగా వర్షాలు.. పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు
- ఘనంగా వీడ్కోలు పలికేందుకు సిద్ధమైన ప్రజలు

సూర్యాపేట, నమస్తే తెలంగాణ ప్రతినిధి : ప్రతిఏటా పాత సంవత్సరం గడిచిపోవడం.. నూతన ఏడాది రావడం సహజం. ప్రజలు తమ దైనందిన జీవితంలో అరకొర అనుభూతులు పంచుకుంటూ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ చివరి రోజును గమ్మత్తుగా జరుపుకునేవారు. ఇది కూడా కొన్నివర్గాలకు మాత్రమే పరిమితమయ్యేది. అయితే గత మూడున్నరేళ్లగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న కార్యక్రమాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉంటూ.. ఏడాది చివరన గుర్తుచేసుకునే జ్ఞాపకాలు అన్నివర్గాలకు సంతోషాన్ని కలిగిస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. 2017కు రెండు నెలల ముందు నూతనంగా సూర్యాపేట జిల్లాగా ఏర్పాటుకావడంతో ప్రజలకు పాలన చేరువై సకాలంలో అన్నీ సమకూరుతున్నాయి. ప్రధానంగా ఈ ఏడాది రాష్ట్ర గవర్నర్ నరసింహన్, సీఎం కేసీఆర్ పర్యటనలు అధికారులు, ప్రజలకు కొత్త ఊపునిచ్చాయి. కాగా, ఎస్ఆర్ఎస్పీ ఆధునీకరణకు నిధులు, భూ రికార్డుల ప్రక్షాళన, యాదవులకు గొర్రెల పంపిణీ పథకం, పోటీ పరీక్షల కోచింగ్ కోసం ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు తదితర నూతన ఆవిష్కరణలతో ప్రజలకు ఎంతో లబ్ధి జరుగుతుంది. సూర్యాపేట మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు, చేనేత కుటుంబాలకు మరమగ్గాల మంజూరు, సంచార పశు వైద్యశాలలు, కేసీఆర్ కిట్‌లలో జిల్లాకు అగ్రస్థానం, అమృత్ పథకానికి శంకుస్థాపన, వచ్చే జనవరి నుంచి రాష్ట్రంలో 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండగా ఇందుకుగాను జిల్లాను పైలెట్‌గా ఎంచుకొని ఇప్పటికే అమలు చేస్తున్నారు. మరో పక్క.. 400కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం జరిగింది.


గొల్లబజారులో ప్రారంభమైన డబుల్ బెడ్రూం ఇళ్లు

ఊహించని రీతిలో మెడికల్ కళాశాల..

ముఖ్యమంత్రి పర్యటన అనగానే అనేక హామీలు, వరాల జల్లులు కురుస్తాయని జిల్లా ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా వాసులు ఊహించని రీతిలో ఏకంగా మెడికల్ కళాశాలను మంజూరు చేసి అందరినీ సంబ్రమాశ్చర్యంలో ముంచారు. అదేవిధంగా జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీకి రూ.15లక్షలు, తండాకు రూ.10లక్షల చొప్పున నిధుల హామీ ఇచ్చి విడుదల కూడా చేశారు. మూసీ ఆధునీకరణకు రూ.65కోట్లు మంజూరు చేశారు.

'డబుల్' సంతోషం..

నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు మంత్రి జగదీష్‌రెడ్డి చొరవతో వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే సూర్యాపేటలో 192పూర్తి చేసుకోగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. జిల్లాకు సాగునీటిని అందించే కృష్ణా, మూసీ నదుల ద్వారా నీటి విడుదల చేయడం జరిగింది.


గొర్రెలను అందజేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి (ఫైల్)

స్కోచ్ అవార్డులు..

మంత్రి జగదీష్‌రెడ్డి ప్రత్యేకంగా తెచ్చిన నిధులతో కలెక్టర్ కె.సురేంద్రమోహన్ చొరవతో ప్రభుత్వ దవాఖానలు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీలను ఆధునీకరించి వసతులు కల్పించడంతో రాష్ట్రానికే అవి ఆదర్శంగా నిలిచాయి. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం నుంచి స్కోచ్ అవార్డు లభించింది. అదేవిధంగా రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా కలెక్టర్ సురేంద్రమోహన్ జిల్లాలో జనహితను ప్రారంభించారు.


ప్రారంభమైన 400 కేవీ సబ్‌స్టేషన్ (ఫైల్)

మిషన్ భగీరథ ట్రయల్‌రన్ పూర్తి...

ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకుగాను ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం జిల్లాలో పూర్తికావచ్చింది. ఇప్పటికే చివ్వెంల వద్ద 120 గ్రామాలకు తాగునీటిని అందించే పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించగా.. తిరుమలగిరిలలో మిషన్ భగీరథ పనులను పూర్తిచేసి ట్రయల్ రన్ నిర్వహించారు.

దీర్ఘకాలిక సమస్యకు మోక్షం...

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి పెన్‌పహాడ్ మండలంలో సుమారు 25వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు టన్నెల్ తవ్వాల్సి ఉండగా.. దాదాపు 15ఏళ్లుగా ఏ నాయకుడూ పట్టించుకోలేదు. దీంతో ఆ ప్రాంత రైతులు మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. కేవలం మూడు నెలల్లోనే కేంద్రం నుంచి అనుమతులు తెచ్చి వెంటనే పనులు ప్రారంభించారు.

కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపనలు

గతేడాది జిల్లా ఏర్పాటై అద్దె భవనాల్లో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించుకోగా.. ఈ ఏడాది ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఈ రెండు నూతన భవనాలకు శంకుస్థాపనలు జరిగాయి. ఇలా అన్నింటా జిల్లా ప్రజలకు సంతోషాన్ని మిగిల్చి ప్రత్యేకతను సంతరించుకున్న 2017కు ఘనంగా వీడ్కోలు పలికేందుకు ప్రజలు సమాయత్తం అవుతున్నారు.


అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు

యాదాద్రిలో భక్తుల రద్దీ

- సందడిగా మారిన ఆలయ పరిసరాలు
- దర్శనం క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు
- ధర్మ దర్శనానికి 4గంటలు, ప్రత్యేక దర్శనానికి 2గంటల సమయం
- శ్రీవారిని దర్శించుకున్న 20వేల మంది భక్తులు

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం భక్తుల సందడి నెలకొంది. పుష్కరిణి, కల్యాణకట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరు వీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు భారులు తీరారు. ధర్మ దర్శనానికి 5గంటలు, ప్రత్యేక దర్శనానికి 2గంటల సమయం పట్టింది. శ్రీవారిని శనివారం సుమారు 20,000 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివునికి అభిషేకం, అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పట్టణ పోలీసుల బృందం ప్రత్యేక చర్యలు చేపట్టారు.


ధర్మదర్శనం క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

8 నుంచి డీపీఈడీ, బీపీఈడీ సెమిస్టర్ పరీక్షలు

ఎంజీ యూనివర్సిటీ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరిలోని డిప్లొఫిజికల్ ఎడ్యూకేషన్(డీపీఈడీ), బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యూకేషన్(బీపీఈడీ) 2016-18 విద్యార్థులకు సెమిస్టర్ 3 పరీక్షలు జనవరి 8నుంచి నిర్వహిస్తున్నట్లు ఎం జీయూ సీఓఈ డాక్టర్ ఆకుల రవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. పరీక్షల కాలనిర్ణయ పట్టికను www. mguniversity.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

డిగ్రీ తృతీయ సంవత్సర వార్షిక ఫీజు షెడ్యూల్స్ విడుదల

- జనవరి 20వరకు చివరి గడువు
- సీఓఈ డాక్టర్ ఆకుల రవి

ఎంజీ యూనివర్సిటీ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లోని డిగ్రీ తృతీయ సంవత్సరం వార్షిక పరీక్షల రెగ్యూలర్, బ్యాక్‌లాగ్ ఫీజు చెల్లింపు షెడ్యూల్స్‌ను శనివారం వర్సిటీలో సీఓఈ డాక్టర్ ఆకుల రవి విడుదల చేశారు. పరీక్ష ఫీజులను చెల్లించడానికి జనవరి 20వరకు ఎలాంటి అపరాద రుసుం లేకుండా అవకాశం ఇచ్చారు. రూ. 100 అపరాధ రుసుంతో జనవరి 25లోగా చెల్లించాలని వెల్లడించారు. పూర్తి వివరాలకు www.mguniversity.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ గమనించాలని సూచించారు.

తాగి రోడ్డెక్కితే.. కిక్కు దిగాల్సిందే

- నూతన సంవత్సర వేడుకలపై పోలీస్‌ల నిఘా
- రాత్రి పది గంటల నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- జిల్లావ్యాప్తంగా ప్రత్యేక టీమ్‌లతో స్పెషల్ డ్రైవ్

సూర్యాపేట, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమవుతున్న మందుబాబులకు కిక్కుదిగేలా పోలీసులు యాక్షన్‌ప్లాన్ తయారు చేశారు. మద్యం తాగి రోడ్లపై బైకులతో చక్కర్లు కొట్టే వారికి ముకుతాడు వేసేలా ప్రత్యేక టీమ్‌లతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టనున్నారు. ఈరోజు రాత్రి 10గంటల నుంచి సోమవారం ఉదయం ఐదు గంటల వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగనున్నది. తాగి ర్యాష్‌గా డ్రైవింగ్ చేసే యువతను కంట్రోల్ చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పక్కా చర్యలు తీసుకోనున్నారు.

నూతన సంవత్సర వేడుకలు అంటే చాలు.. యువత సందడికి అదుపు లేకుండా పో తుంది. డిసెంబర్ 31 అర్ధరాత్రి కొత్త సంవత్సరానికి స్వాగ తం పలికేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసుకొని వేడుకలు నిర్వహించుకుంటారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాపై చక ర్లు కొట్టుకుంటూ వారు చేసే హంగామా అంతాఇంతా కాదు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదల బారిన పడతారు. వీటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణకు సిద్ధమైంది. డిసెంబర్ 31 రాత్రి పది గంటల నుంచి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకుగాను జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్‌స్టేషన్‌లోని స్థానిక ఎస్ఐలతో పాటు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 20బ్రీత్ అనలైజర్లతోపాటు అదనంగా మరికొన్ని బ్రీత్ అనలైజర్లు తెప్పించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపినా, ట్రిబుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపినా వారిని అదుపులోకి తీసుకొని జరిమానా విధించడం, వాహనం సీజ్, లైసెన్స్ రద్దు, బైయిండోవర్ లాంటి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరగడం లాంటి వాటిని పర్యవేక్షించడానికి మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఆర్కెస్ట్రా, డీజేలు, మైక్‌లు ఉపయోగించినా, బాణాసంచా కాల్చినా వారిపై చర్యలు తీసుకోనున్నారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ పట్టణాలు, మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో నిరంతరం పర్యవేక్షణ చేయనున్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలను నడిపే వారిని వెంటనే అదుపులోకి తీసుకోనున్నారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ మున్సిపాల్టీల్లో ప్రత్యేకంగా పికెట్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

డ్రైంక్ అండ్ డ్రైవ్ కేసులో 156మందికి శిక్ష..

జిల్లాలో తాగి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. గడిచిన సంవత్సర కాలంగా 3279మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో 156మందికి శిక్ష పడగా 3123మందికి జరిమానా విధించారు. వీరి నుంచి రూ.56,95,600 జరిమానా రూపంలో కట్టించారు. 2016లో 1306 కేసులు నమోదు కాగా ఈ ఏడాది మూడు రెట్లు పెరగడం గమనార్హం.

ప్రశాంత వాతవరణంలో వేడుకలు జరుపుకోవాలి



యువత నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురికావొద్దు. ఎలాంటి అనుమతి లేకుండా ఆర్కెస్ట్రా, డీజేలు, మైక్‌లతో సంబరాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. తాగి వాహనలు నడిపే వారిని బ్రీత్ అనలైజర్లతో తనిఖీ చేస్తాం. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు పెట్టి కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది. తల్లిదండ్రులే వారి పిల్లలను జాగ్రతగా చూసుకోవాలి.

– ప్రకాష్‌జాదవ్, ఎస్పీ

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

అమ్మా.. కూరగాయల వ్యాపారం ఎట్ల సాగుతోంది..

- మహిళల సాధక బాధకాలు తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు



దేవరకొండ, నమస్తేతెలంగాణ : చింతపల్లి మండలంలోని మాల్‌లో నూతనంగా నిర్మించిన వ్యవసాయ గోదాములను ప్రారంభించిన అనంతరం మంత్రి హరీశ్‌రావు పక్కనే కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. కూరగాయల వ్యాపారం చేస్తున్న మహిళలతో ముచ్చటించి వారి సాధక బాధకాలను తెలుసుకున్నారు. వ్యాపారం ఎలా సాగుతోందని ఆరా తీశారు. గిట్టుబాటు కలుగుతుందా.. అని వివరాలు తెలుసుకున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసి కూరగాయల వ్యాపారం సాగిస్తున్నామని ఈ సందర్భంగా వారు మంత్రికి వివరించారు. కూరగాయల విక్రయాల కోసం శాశ్వత ప్రతిపాదికన షెడ్లను ఏర్పాటు చేయాలని వారు మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారు. ఇక్కడ ఎక్కువ సమయాన్ని కేటాయించిన మంత్రి మార్కెట్ యార్డు ఆవరణలో కలియదిరిగారు. తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ మాల్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ఈ సందర్భంగా మంత్రికి విన్నవించారు.

పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న హోంమంత్రి నాయిని

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ నూతన భవన నిర్మాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ నుంచి భవన నిర్మాణానికి మంజూరైన రూ.75 లక్షలతో పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్, పోలీస్ హౌసింగ్ ఐజీ బి.మల్లారెడ్డి, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రవికుమార్, నాంపల్లి సీఐ బాల గంగిరెడ్డి, ఎస్ఐ నాగభూషణ్‌రావుతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారమే కేసీఆర్ లక్ష్యం



మాల్‌లో గోదాంను ప్రారంభిస్తున్న మంత్రులు

మాల్ : రైతుల సమస్యలు పరిస్కరించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యుత్, ఎస్సీకులాల అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండల పరిధిలో రూ.3కోట్ల నాబార్డు నిధులతో నిర్మించిన గిడ్డంగులను వారు శనివారం ప్రారంభించారు. ముందుగా మంత్రులకు టీఆర్ఎస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మార్కెట్ యార్డు తిరిగి రైతులు, వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం పట్ల కేసీఆర్ ఎప్పుడు ముందుంటాడన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్ నేనావత్ బాలూనాయక్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, కలెక్టర్ గౌర ఉప్పల్, ఆర్డీఓ లింగ్యానాయక్, ఎంపీపీ రవికుమార్, జడ్పీటీసీ హరినాయక్, ఎంపీడీఓ మమతాబాయి, తహసీల్దార్ దేవదాస్, స్థానిక సర్పంచ్ అంగిరెకుల విజయ గోవర్ధన్, ఎంపీటీసీ చేపూరి జగదాంబ, మార్కెట్ యార్డు మేనేజర్ ఆలీం, చంద్రశేఖర్, టీఆర్ఎస్ నాయకులు మాస భాస్కర్, శ్రీనివాస్, బి.పులిరాజు, బి.నిరంజన్ గౌడ్, ఎం.జగన్, పోషయ్య, నరేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో : మార్కెట్‌లో పర్యటిస్తున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

డిండి ఎత్తిపోతలతో..
ఫ్లోరైడ్‌కు చరమగీతం

- కాంగ్రెస్ నేతలవి అవకాశవాద రాజకీయాలు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం.. జానా, ఉత్తమ్‌లకు సవాల్
- జనవరిలోనే పూర్తిస్థాయిలో భూసేకరణ పరిహారం చెల్లింపులు
- పొగిళ్ల, నంబాపురం లిఫ్టుల ఏర్పాటుకు హామీ
- కాంగ్రెస్‌పై మూకుమ్మడిగా మంత్రులు హరీశ్, నాయిని, జగదీష్‌రెడ్డి ఫైర్
- దేవరకొండ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి శ్రీకారం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, వేదికపై హోం మంత్రి నాయిని, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ గుత్తా, జడ్పీచైర్మన్ బాలూనాయక్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బండా నరేందర్‌రెడ్డి తదితరులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : ప్రతి చుక్క వాన నీటిని ఒడిసి పట్టి సాగు, తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళ్తోందని భారీ నీటి పారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కొండమల్లేపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం నిర్వహించిన సభలో మాట్లాడారు. దేవరకొండ ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్యను శాశ్వతంగా పారదోలేందుకు సీఎం కేసీఆర్ రూ.6,500 కోట్లతో డిండి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారని చెప్పారు. అయితే డిండి ఎత్తిపోతలకు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీరివ్వనీయకుండా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. ఈ విషయమై జిల్లాకు చెందిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి, కోమటిరెడ్డి, పద్మావతిలు ఏ రోజు కూడా ఎత్తిపోతల నీటిపై మాట్లాడలేదని అన్నారు. వారు ఫ్లోరైడ్ ప్రాంతమైన దేవరకొండకు నీళ్లు కావాలని అడగలేకపోయారని విమర్శించారు. సాదా బైనామా కింద ఒక్క రూపాయి ఫీజు లేకుండా ప్రభుత్వం రైతులకు పట్టాలను అందజేస్తోందన్నారు. ప్రతి ఎకరాకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.8వేలు ఇచ్చేందుకు సంకల్పించిన సీఎం కేసీఆర్ భూరికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. జిల్లాలో 9,37,620 ఎకరాల భూమిని ఎలాంటి సమస్యలు లేకుండా ప్రక్షాళన చేయడంతో 3,71,631 రైతులకు భూ సమస్యల నుంచి విముక్తి కలిగిందన్నారు. నల్లగొండ జిల్లాలో త్వరలో బత్తాయి, నిమ్మ, దొండ మార్కెట్లను అందుబాటులోకి తెస్తామన్నారు. విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ కరువు పరిస్థితుల నేపథ్యంలో దేవరకొండ గిరిజనులు బిడ్డలను అమ్ముకునే పరిస్థితి వచ్చిందని, ఈ ప్రాంత పరిస్థితులను పూర్తిగా మార్చివేసేందుకు ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. పార్టీలకతీతంగా సీఎం కేసీఆర్ అన్ని ప్రాంతాలకు సమ ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి చేస్తుంటే కాంగ్రెస్ నేతలు క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు ఎన్ని నిధులు కేటాయించామో, అదే స్థాయిలో ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాలకు కూడా అంతే కేటాయించినట్లు వివరించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి మంత్రులుగా ఉన్న సమయంలో వారి సొంత నియోజకవర్గాలకు ఖర్చు చేసిన నిధుల కంటే టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎక్కువ నిధులు ఖర్చు చేశామన్నారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వ్యతిరేకించే పద్ధతులను కాంగ్రెస్ నేతలు మానుకోవాలని హితవు పలికారు. జానారెడ్డి డిండి ఎత్తిపోతల కంటే ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకే అత్యధిక ప్రాధాన్యమిచ్చారని అన్నారు. ఉత్తర తెలంగాణకు సమానంగా దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ, అచ్చంపేట ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, గువ్వల బాలరాజు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బాలూనాయక్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జాయింట్ కలెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ లింగ్యానాయక్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం, ఎంపీపీలు మేకల శ్రీనివాస్‌యాదవ్, హరినాయక్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, దేవరకొండ నగర పంచాయతీ చైర్మన్ మంజ్యానాయక్, వైస్ చైర్మన్ నలగాసు జాన్‌యాదవ్, నాయకులు కేతావత్ లాలూనాయక్, తేరా గోవర్ధన్‌రెడ్డి, రాంబాబు నాయక్, కేసాని లింగారెడ్డి, దస్రునాయక్, అందుగుల ముత్యాలు, ఎంఏ సిరాజ్‌ఖాన్, ఏవీ రెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, హన్మంతు వెంకటేష్ గౌడ్, టీవీఎన్ రెడ్డి, మారుపాకుల సురేష్‌గౌడ్, శిరందాసు కృష్ణయ్య, పస్నూరి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి



దేవరకొండలో సమావేశానికి హాజరైన ప్రజలు



గిరిజన తలపాగాలతో ఆసీనులైన మంత్రులు

రిజర్వాయర్ వద్దే మంత్రి హరీశ్‌రావు సమీక్ష

డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పర్యటన సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ప్రాజెక్టు వద్దే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సానుకూల నిర్ణయాలు ప్రకటించారు. రూ.470కోట్లతో చేపడుతున్న రిజర్వాయర్ పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం.. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులపై అధికారులతో సమీక్షించారు. వచ్చే జూన్, జూలై నాటికి రిజర్వాయర్‌లో 4టీఎంసీల నీటిని నిల్వ చేసేలా పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే పెండ్లిపాకల రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో జాప్యమవుతుందని అన్నారు. కాంట్రాక్టర్‌కు ఫైనల్ నోటీసు జారీ చేశామని, వారం రోజుల్లో పనులు వేగవంతం చేయని పక్షంలో కాంట్రాక్టును రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలుస్తామన్నారు. ముంపు ఆవాసాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్, జడ్పీ చైర్మన్ బాలూనాయక్‌లు మంత్రికి విజ్ఞప్తి చేయగా మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించారు. పెండ్లిపాకల రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న ఆవాసాలతో పాటు, నక్కలగండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న మోత్యా తండాను ఆర్అండ్ఆర్‌లో చేర్చి పునరావాస సాయం అందించేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి గిరిజనులకు సంబంధించిన వేల ఎకరాలకు సాగు నీరందించే పొగిళ్ల, నంబాపురం లిఫ్టులను ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద చేపట్టేందుకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ముఖం చాటేసిన కాంగ్రెస్ నేతలు



డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు నుంచి నీళ్లివ్వవద్దని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అడ్డుపడుతుంటే నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చర్చలో పాల్గొనకుండా ముఖం చాటేశారు. జిల్లా ప్రజలపై వారికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో ఈ విషయంలో తెలిసిపోయింది. సీఎం కేసీఆర్ దేశంలోనే తెలంగాణను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారు. హైలెవెల్ కెనాల్‌లో భాగంగా చేపడుతున్న 7బీ పనులను పూర్తి చేస్తే వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయి. మంత్రులు ఈ దిశగా కృషిచేయాలి.

– గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ

పెద్ద మనసుతో సహకారం అందించాలి



అక్కంపల్లి రిజర్వాయర్ సీపేజ్ వాటర్‌తో దుగ్యాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు మంత్రి హరీష్‌రావు కళ్లారా చూశారు. పెండ్లిపాకల రిజర్వాయర్ పక్కనే ఉన్న గాజీనగర్‌కు కూడా ఇదే పరిస్థితి రానుంది. పెద్ద మనసుతో మంత్రి హరీష్ రావు సాయం అందించాలి. సాగు, తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు బెండల్‌రావు చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలి. పొగిళ్ల, నంబాపురం లిఫ్టులను చేపట్టాలి. ఈ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి అభివృద్ధి పర్చాలి.

– నేనావత్ బాలూనాయక్, జడ్పీ చైర్మన్

పొగిళ్ల, నంబాపురం లిఫ్టులను చేపట్టాలి



పొగిళ్ల, నంబాపురం లిఫ్టులను చేపట్టి సాగర్ బ్యాక్ వాటర్ నుంచి నీటిని మళ్లిస్తే గిరిజనులకు సంబంధించిన వేలాది ఎకరాలు సాగులోకి వస్తాయి. గొప్ప హృదయంతో సీఎం కేసీఆర్ దేవరకొండ అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి నిధులు మంజూరు చేస్తున్నారు. డిండి ఎత్తిపోతల పథకంతో ఫ్లోరైడ్ బాధలు, కరువు పరిస్థితుల నుంచి ఈ ప్రాంత ప్రజానీకం బయటపడుతుంది. గతంలో డిండి ప్రాజెక్టును కల్వకుర్తి ఎత్తిపోతల నీటితో నింపుకుని తాగు, సాగునీటి ఇబ్బందుల నుంచి బయటపడ్డం. త్వరలోనే పెండ్లిపాకల నుంచి కూడా నీటిని విడుదల చేసుకోబోతున్నందుకు సంతోషంగా ఉంది.

– రమావత్ రవీంద్ర కుమార్, దేవరకొండ ఎమ్మెల్యే

ప్రాజెక్టులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రులు హరీశ్, నాయిని, జగదీష్‌రెడ్డి
- నక్కలగండి ప్రాజెక్టు పనుల పరిశీలన



ప్రాజెక్టు వివరాలను మంత్రి హరీశ్‌రావుకు తెలియజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

చందంపేట : తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టుల పనులను పూర్తి చేయడమే ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామ పరిధిలోని నక్కలగండి తండా వద్ద చేపడుతున్న నక్కలగండి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను శనివారం హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బాలూనాయక్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అటవీ శాఖ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి కట్ట నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల పూర్తికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. నక్కలగండి ప్రాజెక్టు కట్ట నిర్మాణంలో ముంపునకు గురవుతున్న గ్రామాలకు నష్టపరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూములు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించామని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపడితే రైతుల సమస్యలు తీరిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపడుతున్నామని అన్నారు. శ్రీశైలం సొరంగమార్గంలో భాగంగా టన్నెల్ –1, టన్నెల్ –2 పనులను ఇప్పటికే 60 శాతం పూర్తయినట్లు వివరించారు. అనంతరం ప్రాజెక్టు పనులపై దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా చందంపేట మండల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు న్యాయం చేస్తామని తండావాసులకు హామీఇచ్చారు. కార్యక్రమంలో జేసీ నారాయణరెడ్డి, నీటి పారుదల శాఖ సీఈ సునీల్, ఈఈ కర్ణాకర్‌రెడ్డి, ఎస్ఈ అమిత్ ఖాన్, డీఈ చక్రపాణి, దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్, ఎంపీపీ రమాదేవి గోవింద్ యాదవ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.24 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



దేవరకొండ : కొండభీమనపల్లిలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : దేవరకొండ నియోజకవర్గంలో శనివారం ముగ్గురు మంత్రులు విస్తృతంగా పర్యటించారు. దేవరకొండ, కొండమల్లేపల్లి, చింతపల్లి, చందంపేట మండలాల్లో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి పర్యటించి రూ.24కోట్ల పనులకు సంబంధించిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరిన మంత్రులు ఉదయం 10.45 గంటలకు మాల్‌కు చేరుకుని అక్కడ రూ.3కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ గోదాములను ప్రారంభించారు.

అక్కడి నుంచి చింతపల్లి మండల కేంద్రానికి చేరుకుని అక్కడ రూ.6కోట్ల వ్యయంతో నిర్మించిన మార్కెట్ గోదాములను ప్రారంభించారు. అనంతరం రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న పోలీస్‌స్టేషన్ భవనానికి శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి కొండమల్లేపల్లికి చేరుకుని రూ.1.50కోట్ల వ్యయంతో నిర్మించిన గోదాములను ప్రారంభించిన అనంతరం అక్కడే నిర్వహించిన బహిరంగసభలో మంత్రులు పాల్గొన్నారు. నేరుగా దేవరకొండ పట్టణానికి చేరుకుని డిండి రోడ్డులో రూ.6కోట్లతో చేపట్టనున్న ఐసీడీఎస్ పథకం కింద చేపట్టే పనులకు చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. చందంపేట మండలంలో ఎస్సెల్బీసీ పథకంలో భాగంగా చేపడుతున్న నక్కలగండి రిజర్వాయర్‌ను సందర్శించి టన్నెల్–2 సొరంగం పనుల పురోగతిని మంత్రులు పరిశీలించారు. ఇక్కడే మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం తిరిగి దేవరకొండకు బయల్దేరి వెళ్లారు. మండలంలోని కొండభీమనపల్లి వద్ద రూ.6.30 కోట్ల వ్యయంతో నిర్మించే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 4.30 గంటలకు మంత్రులు హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. మంత్రుల రాక సందర్భంగా జడ్పీ చైర్మన్ నేనావత్ బాలూనాయక్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లు భారీ ఏర్పాట్లు చేసి మంత్రులకు ఘనస్వాగతం పలికారు.

చింతపల్లిలో గిడ్డంగుల ప్రారంభం



చింతపల్లిలో గిడ్డంగులను ప్రారంభిస్తున్న మంత్రులు

చింతపల్లి : తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం వారు చింతపల్లి మండల కేంద్రంలో రూ.6 కోట్ల నాబార్డు నిధులతో నిర్మించిన 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగులను శనివారం వారు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రులకు స్థానిక టీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. వారి వెంట ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, జడ్పీ చైర్మన్ నేనావత్ బాలూనాయక్, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి, బండా నరేందర్‌రెడ్డి, లాలూనాయక్, ఆర్డీఓ లింగ్యానాయక్, ఎంపీపీ రవినాయక్, జడ్పీటీసీ హరిలాల్, జిల్లా మార్కెటింగ్ ఇన్‌చార్జి అలీ, సర్పంచ్ నట్వ అంజనమ్మ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిడి కృష్ణారెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, నట్వ గిరిధర్, ఎల్లెంకి అశోక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



దేవరకొండలో మంత్రులు రాకకోసం ఎదురుచూస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జేసీ తదితరులు



మంత్రులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న స్థానిక నేతలు

(Dwaraka) https://t.me/telugudailynews

అమ్మా.. కూరగాయల వ్యాపారం ఎట్లా సాగుతోంది..

- మహిళల సాధక బాధకాలు తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు



దేవరకొండ, నమస్తేతెలంగాణ : చింతపల్లి మండలంలోని మాల్‌లో నూతనంగా నిర్మించిన వ్యవసాయ గోదాములను ప్రారంభించిన అనంతరం మంత్రి హరీశ్‌రావు పక్కనే కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. కూరగాయల వ్యాపారం చేస్తున్న మహిళలతో ముచ్చటించి వారి సాధక బాధకాలను తెలుసుకున్నారు. వ్యాపారం ఎలా సాగుతోందని ఆరా తీశారు. గిట్టుబాటు కలుగుతుందా.. అని వివరాలు తెలుసుకున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసి కూరగాయల వ్యాపారం సాగిస్తున్నామని వారు మంత్రికి వివరించారు. కూరగాయల విక్రయాల కోసం శాశ్వత ప్రతిపాదికన షెడ్లను ఏర్పాటు చేయాలని వారు మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారు. అక్కడ ఎక్కువ సమయాన్ని కేటాయించిన మంత్రి మార్కెట్ యార్డు ఆవరణలో కలియదిరిగారు. తమను పర్మనెంట్ చేయాలని కోరుతూ మాల్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఈ సందర్భంగా మంత్రికి విన్నవించారు.

పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న హోంమంత్రి నాయిని

చింతపల్లి : చింతపల్లి మండలంలో పోలీస్‌స్టేషన్ నూతన భవన నిర్మాణ రాష్ట్ర హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ నుంచి భవన నిర్మాణానికి మంజూరైన రూ.75 లక్షలతో పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్, పోలీస్ హౌసింగ్ ఐజీ బి.మల్లారెడ్డి, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రవిశంకర్, నాంపల్లి సీఐ బాల గంగిరెడ్డి, ఎస్ఐ నాగభూషణ్‌రావుతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారమే కేసీఆర్ లక్ష్యం



మాల్‌లో గోదాంను ప్రారంభిస్తున్న మంత్రులు

మాల్ : రైతుల సమస్యలు పరిష్కరించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యుత్, ఎస్సీకులాల అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండల పరిధిలో రూ.3కోట్ల నాబార్డు నిధులతో నిర్మించిన గిడ్డంగులను వారు శనివారం ప్రారంభించారు. ముందుగా మంత్రులకు టీఆర్ఎస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మార్కెట్ యార్డు తిరిగి రైతులు, వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం పట్ల కేసీఆర్ ఎప్పుడు ముందుంటాడన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్ నేనావత్ బాలూనాయక్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, కలెక్టర్ గౌర ఉప్పల్, ఆర్డీఓ లింగ్యానాయక్, ఎంపీపీ రవికుమార్, జడ్పీటీసీ హరినాయక్, ఎంపీడీఓ మమతాబాయి, తహసీల్దార్ దేవదాస్, స్థానిక సర్పంచ్ అంగిరెకుల విజయ గోవర్దన్, ఎంపీటీసీ చేపూరి జగదాంబ, మార్కెట్ యార్డు మేనేజర్ ఆలీం, చంద్రశేఖర్, టీఆర్ఎస్ నాయకులు మాస భాస్కర్, శ్రీనివాస్, బి.పులిరాజు, బి.నిరంజన్ గౌడ్, ఎం.జగన్, పోషయ్య, నరేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో : మార్కెట్‌లో పర్యటిస్తున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

డిండి ఎత్తిపోతలతో..

ఫ్లోరైడ్‌కు చరమగీతం

- కాంగ్రెస్ నేతలవి అవకాశవాద రాజకీయాలు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం.. జానా, ఉత్తమ్‌లకు సవాల్
- జనవరిలోనే పూర్తిస్థాయిలో భూసేకరణ పరిహారం చెల్లింపులు
- పొగిళ్ల, నంబాపురం లిఫ్టుల ఏర్పాటుకు హామీ
- కాంగ్రెస్‌పై మూకుమ్మడిగా మంత్రులు హరీశ్, నాయిని, జగదీష్‌రెడ్డి ఫైర్
- దేవరకొండ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి శ్రీకారం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, వేదికపై హోం మంత్రి నాయిని, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ గుత్తా, జడ్పీచైర్మన్ బాలూనాయక్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బండా నరేందర్‌రెడ్డి తదితరులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : ప్రతి చుక్క వాన నీటిని ఒడిసి పట్టి సాగు, తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళ్తోందని భారీ నీటి పారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కొండమల్లేపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం నిర్వహించిన సభలో మాట్లాడారు. దేవరకొండ ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్యను శాశ్వతంగా పారదోలేందుకు సీఎం కేసీఆర్ రూ.6,500 కోట్లతో డిండి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారని చెప్పారు. అయితే డిండి ఎత్తిపోతలకు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీరివ్వనీయకుండా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. ఈ విషయమై జిల్లాకు చెందిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి, కోమటిరెడ్డి, పద్మావతిలు ఏ రోజు కూడా ఎత్తిపోతల నీటిపై మాట్లాడలేదని అన్నారు. వారు ఫ్లోరైడ్ ప్రాంతమైన దేవరకొండకు నీళ్లు కావాలని అడగలేకపోయారని విమర్శించారు. సాదా బైనామా కింద ఒక్క రూపాయి ఫీజు లేకుండా ప్రభుత్వం రైతులకు పట్టాలను అందజేస్తోందన్నారు. ప్రతి ఎకరాకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.8వేలు ఇచ్చేందుకు సంకల్పించిన సీఎం కేసీఆర్ భూరికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. జిల్లాలో 9,37,620 ఎకరాల భూమిని ఎలాంటి సమస్యలు లేకుండా ప్రక్షాళన చేయడంతో 3,71,631 రైతులకు భూ సమస్యల నుంచి విముక్తి కలిగిందన్నారు. నల్లగొండ జిల్లాలో త్వరలో బత్తాయి, నిమ్మ, దొండ మార్కెట్లను అందుబాటులోకి తెస్తామన్నారు. విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ కరువు పరిస్థితుల నేపథ్యంలో దేవరకొండ గిరిజనులు బిడ్డలను అమ్ముకునే పరిస్థితి వచ్చిందని, ఈ ప్రాంత పరిస్థితులను పూర్తిగా మార్చివేసేందుకు ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. పార్టీలకతీతంగా సీఎం కేసీఆర్ అన్ని ప్రాంతాలకు సమ ప్రాధాన్యమిచ్చి అభివృద్ధి చేస్తుంటే కాంగ్రెస్ నేతలు క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలకు ఎన్ని నిధులు కేటాయించామో, అదే స్థాయిలో ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాలకు కూడా అంతే కేటాయించినట్లు వివరించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి మంత్రులుగా ఉన్న సమయంలో వారి సొంత నియోజకవర్గాలకు ఖర్చు చేసిన నిధుల కంటే టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎక్కువ నిధులు ఖర్చు చేశామన్నారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వ్యతిరేకించే పద్ధతులను కాంగ్రెస్ నేతలు మానుకోవాలని హితవు పలికారు. జానారెడ్డి డిండి ఎత్తిపోతల కంటే ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకే అత్యధిక ప్రాధాన్యమిచ్చారని అన్నారు. ఉత్తర తెలంగాణకు సమానంగా దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ, అచ్చంపేట ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, గువ్వల బాలరాజు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బాలూనాయక్, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జాయింట్ కలెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ లింగ్యానాయక్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం, ఎంపీపీలు మేకల శ్రీనివాస్‌యాదవ్, హరినాయక్, జడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, దేవరకొండ నగర పంచాయతీ చైర్మన్ మంజ్యానాయక్, వైస్ చైర్మన్ నలగాసు జాన్‌యాదవ్, నాయకులు కేతావత్ లాలూనాయక్, తేరా గోవర్దన్‌రెడ్డి, రాంబాబు నాయక్, కేసాని లింగారెడ్డి, దస్రునాయక్, అందుగుల ముత్యాలు, ఎంపఎ సిరాజ్‌ఖాన్, ఏవీ రెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, హన్మంతు వెంకటేష్ గౌడ్, టీవీఎన్ రెడ్డి, మారుపాకుల సురేష్‌గౌడ్, శిరందాసు కృష్ణయ్య, పస్నూరి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి



దేవరకొండలో సమావేశానికి హాజరైన ప్రజలు



గిరిజన తలపాగాలతో ఆసీనులైన మంత్రులు

రిజర్వాయర్ వద్దే మంత్రి హరీశ్‌రావు సమీక్ష

డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పర్యటన సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ప్రాజెక్టు వద్దే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సానుకూల నిర్ణయాలు ప్రకటించారు. రూ.470కోట్లతో చేపడుతున్న రిజర్వాయర్ పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం.. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులపై అధికారులతో సమీక్షించారు. వచ్చే జూన్, జూలై నాటికి రిజర్వాయర్‌లో 4టీఎంసీల నీటిని నిల్వ చేసేలా పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే పెండ్లిపాకల రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో జాప్యమవుతుందని అన్నారు. కాంట్రాక్టర్‌కు ఫైనల్ నోటీసు జారీ చేశామని, వారం రోజుల్లో పనులు వేగవంతం చేయని పక్షంలో కాంట్రాక్టును రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలుస్తామన్నారు. ముంపు ఆవాసాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్, జడ్పీ చైర్మన్ బాలూనాయక్‌లు మంత్రికి విజ్ఞప్తి చేయగా మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించారు. పెండ్లిపాకల రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న ఆవాసాలతో పాటు, నక్కలగండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న మోత్యా తండాను ఆర్అండ్ఆర్‌లో చేర్చి పునరావాస సాయం అందించేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి గిరిజనులకు సంబంధించిన వేల ఎకరాలకు సాగు నీరందించే పొగిళ్ల, నంబాపురం లిఫ్టులను ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద చేపట్టేందుకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

ముఖం చాటేసిన కాంగ్రెస్ నేతలు



డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు నుంచి నీళ్లివ్వవద్దని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అడ్డుపడుతుంటే నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చర్చలో పాల్గొనకుండా ముఖం చాటేశారు. జిల్లా ప్రజలపై వారికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో ఈ విషయంలో తెలిసిపోయింది. సీఎం కేసీఆర్ దేశంలోనే తెలంగాణను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారు. హైలెవెల్ కెనాల్‌లో భాగంగా చేపడుతున్న 7బీ పనులను పూర్తి చేస్తే వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయి. మంత్రులు ఈ దిశగా కృషిచేయాలి.

– గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ

పెద్ద మనసుతో సహకారం అందించాలి



అక్కంపల్లి రిజర్వాయర్ సీపేజ్ వాటర్‌తో దుగ్యాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు మంత్రి హరీష్‌రావు కళ్లారా చూశారు. పెండ్లిపాకల రిజర్వాయర్ పక్కనే ఉన్న గాజీనగర్‌కు కూడా ఇదే పరిస్థితి రానుంది. పెద్ద మనసుతో మంత్రి హరీష్‌రావు సాయం అందించాలి. సాగు, తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు బెండల్‌రావు చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలి. పొగిళ్ల, నంబాపురం లిఫ్టులను చేపట్టాలి. ఈ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి అభివృద్ధి పర్చాలి.

– నేనావత్ బాలూనాయక్, జడ్పీ చైర్మన్

పొగిళ్ల, నంబాపురం లిఫ్టులను చేపట్టాలి



పొగిళ్ల, నంబాపురం లిఫ్టులను చేపట్టి సాగర్ బ్యాక్ వాటర్ నుంచి నీటిని మళ్లిస్తే గిరిజనులకు సంబంధించిన వేలాది ఎకరాలు సాగులోకి వస్తాయి. గొప్ప హృదయంతో సీఎం కేసీఆర్ దేవరకొండ అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి నిధులు మంజూరు చేస్తున్నారు. డిండి ఎత్తిపోతల పథకంతో ఫ్లోరైడ్ బాధలు, కరువు పరిస్థితుల నుంచి ఈ ప్రాంత ప్రజానీకం బయటపడుతుంది. గతంలో డిండి ప్రాజెక్టును కల్వకుర్తి ఎత్తిపోతల నీటితో నింపుకుని తాగు, సాగునీటి ఇబ్బందుల నుంచి బయటపడ్డం. త్వరలోనే పెండ్లిపాకల నుంచి కూడా నీటిని విడుదల చేసుకోబోతున్నందుకు సంతోషంగా ఉంది.

– రమావత్ రవీంద్ర కుమార్, దేవరకొండ ఎమ్మెల్యే

ప్రాజెక్టులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రులు హరీశ్, నాయిని, జగదీష్‌రెడ్డి
- నక్కలగండి ప్రాజెక్టు పనుల పరిశీలన



ప్రాజెక్టు వివరాలను మంత్రి హరీశ్‌రావుకు తెలియజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

చందంపేట : తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టుల పనులను పూర్తి చేయడమే ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామ పరిధిలోని నక్కలగండి తండా వద్ద చేపడుతున్న నక్కలగండి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను శనివారం హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బాలూనాయక్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అటవీ శాఖ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి కట్ట నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల పూర్తికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. నక్కలగండి ప్రాజెక్టు కట్ట నిర్మాణంలో ముంపునకు గురవుతున్న గ్రామాలకు నష్టపరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూములు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించామని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపడితే రైతుల సమస్యలు తీరిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపడుతున్నామని అన్నారు. శ్రీశైలం సొరంగమార్గంలో భాగంగా టన్నెల్ –1, టన్నెల్ –2 పనులను ఇప్పటికే 60 శాతం పూర్తయినట్లు వివరించారు. అనంతరం ప్రాజెక్టు పనులపై దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా చందంపేట మండల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు న్యాయం చేస్తామని తండావాసులకు హామీఇచ్చారు. కార్యక్రమంలో జేసీ నారాయణరెడ్డి, నీటి పారుదల శాఖ సీఈ సునీల్, ఈఈ కర్నాకర్‌రెడ్డి, ఎస్ఈ అమిత్ ఖాన్, డీఈ చక్రపాణి, దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్, ఎంపీపీ రమాదేవి గోవింద్ యాదవ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.24 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



దేవరకొండ : కొండభీమనపల్లిలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

దేవరకొండ, నమస్తేతెలంగాణ : దేవరకొండ నియోజకవర్గంలో శనివారం ముగ్గురు మంత్రులు విస్తృతంగా పర్యటించారు. దేవరకొండ, కొండమల్లేపల్లి, చింతపల్లి, చందంపేట మండలాల్లో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు, విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి పర్యటించి రూ.24కోట్ల పనులకు సంబంధించిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరిన మంత్రులు ఉదయం 10.45 గంటలకు మాల్‌కు చేరుకుని అక్కడ రూ.3కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ గోదాములను ప్రారంభించారు.

అక్కడి నుంచి చింతపల్లి మండల కేంద్రానికి చేరుకుని అక్కడ రూ.6కోట్ల వ్యయంతో నిర్మించిన మార్కెట్ గోదాములను ప్రారంభించారు. అనంతరం రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న పోలీస్‌స్టేషన్ భవనానికి శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి కొండమల్లేపల్లికి చేరుకుని రూ.1.50కోట్ల వ్యయంతో నిర్మించిన గోదాములను ప్రారంభించిన అనంతరం అక్కడే నిర్వహించిన బహిరంగసభలో మంత్రులు పాల్గొన్నారు. నేరుగా దేవరకొండ పట్టణానికి చేరుకుని డిండి రోడ్డులో రూ.6కోట్లతో చేపట్టనున్న ఐసీడీఎస్ పథకం కింద చేపట్టే పనులకు చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. చందంపేట మండలంలో ఎస్సెల్బీసీ పథకంలో భాగంగా చేపడుతున్న నక్కలగండి రిజర్వాయర్‌ను సందర్శించి టన్నెల్–2 సొరంగం పనుల పురోగతిని మంత్రులు పరిశీలించారు. ఇక్కడే మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం తిరిగి దేవరకొండకు బయల్దేరి వెళ్లారు. మండలంలోని కొండభీమనపల్లి వద్ద రూ.6.30 కోట్ల వ్యయంతో నిర్మించే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 4.30 గంటలకు మంత్రులు హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. మంత్రుల రాక సందర్భంగా జడ్పీ చైర్మన్ నేనావత్ బాలూనాయక్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లు భారీ ఏర్పాట్లు చేసి మంత్రులకు ఘనస్వాగతం పలికారు.

చింతపల్లిలో గిడ్డంగుల ప్రారంభం

చింతపల్లి : తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం వారు చింతపల్లి మండల కేంద్రంలో రూ.6 కోట్ల నాబార్డు నిధులతో నిర్మించిన 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగులను శనివారం వారు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రులకు స్థానిక టీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. వారి వెంట ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, జడ్పీ చైర్మన్ నేనావత్ బాలూనాయక్, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి, బండా నరేందర్‌రెడ్డి, లాలూనాయక్, ఆర్డీఓ లింగ్యానాయక్, ఎంపీపీ రవినాయక్, జడ్పీటీసీ హరిలాల్, జిల్లా మార్కెటింగ్ ఇన్‌చార్జి అలీ, సర్పంచ్ నట్వ అంజనమ్మ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిడి కృష్టారెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, నట్వ గిరిధర్, ఎల్లెంకి అశోక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



చింతపల్లిలో గిడ్డంగులను ప్రారంభిస్తున్న మంత్రులు



దేవరకొండలో మంత్రులు రాకకోసం ఎదురుచూస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, జేసీ తదితరులు



మంత్రులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న స్థానిక నేతలు

(Dwaraka) https://t.me/telugudailynews

ఎంఎస్‌డబ్ల్యూ పరీక్ష వాయిదా

ఎంజీయూనివర్సిటీ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని నల్లగొండ, సూర్యాపేట, యాద్రాద్రి-భువనగిరి జిల్లాలోని ఎంఎస్‌డబ్ల్యూ మొదటి సెమిస్టర్ నాలుగో పేపర్ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆకుల రవి ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈ పరీక్షను జనవరి 10న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి హాజరుకావాలని కోరారు.

జనవరి 4న స్వచ్ఛసర్వేక్షణ్ కేంద్ర బృందం రాక

• మరుగుదొడ్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు


నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు

నీలగిరి : జనవరి 4న నిర్వహించనున్న స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా శనివారం జిల్లా కేంద్ర దవాఖాన, బస్టాండ్‌ను మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు పరిశీలించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం గురువారం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అయన పర్యటించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇ ప్పటికే పట్టణాన్ని పరిశుభ్రం గా చేస్తున్న చర్యల్లో భాగంగా మున్సిపల్ యంత్రాంగం పబ్లిక్ టాయిలెట్లను కూడా శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బృందం వస్తున్నందున టాయ్‌లెట్స్ ముందు ముగ్గులు కూడా వేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఎంజీయూ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న వీసీ అల్తాఫ్‌హుస్సేన్, అధ్యాపకులు

ఎంజీయూనివర్సిటీ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ 2018 డైరీని శనివారం వీసీ ప్రొ॥ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ॥ యు.ఉమేష్‌కుమార్, అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ అల్వాల రవి, సీఓఈ డాక్టర్ ఆకుల రవి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ మిర్యాల రమేష్, డాక్టర్ శ్వేత, తిరుమల పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

శివాజీనగర్ : ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో భీమయ్య, సుదర్శన్, సైదులు, కళ్యాణ్, విజయ్, రమేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా శిశు సంక్షేమశాఖ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ ఎన్నికలు

నీలగిరి: మహిళా శిశు సంక్షేమ శాఖ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ ఎన్నికలు అదివారం టీఎన్‌జీఓస్ భవన్‌లో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఎం.శ్రావణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా శిశు సంక్షేమశాఖ ఉద్యోగులు, సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా మలేరియా అధికారికి ఏడీగా ఉద్యోగోన్నతి



నీలగిరి: జిల్లా మలేరియా ఆధికారి కోడి ఓం ప్రకాశ్‌కు వరంగల్‌జోన్ వైద్యారోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగున్నర సంవత్సరాలుగా జిల్లాలో మలేరియా అధికారిగా పనిచేసిన ఆయన దోమల నివారణకు విశేష కృషి చేశారు. 35 సంవత్సరాలుగా వైద్యారోగ్యశాఖలో సేవలందిస్తున్న ఆయన డిసెంబర్ 31న ఉద్యోగ విరమణ పొందనున్నారు.

జనవరి 5న హైదరాబాద్‌లో ప్రార్థనా సదస్సు : రేఖల భద్రాద్రి

నల్లగొండ కల్చరల్: క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీన హైదరాబాద్‌లో స్వఛ్‌భారత్ ప్రార్థనా సదస్సు నిర్వహిస్తున్నట్లు క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రేఖల భద్రాద్రి అన్నారు. శనివారం రాత్రి నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. సదస్సుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు హాజరుకానున్నట్లు, జిల్లాలోని క్రిస్టియన్లు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వేణుగోపాల్, పోకల అశోక్ తదితరలు పాల్గొన్నారు.

SUPER HIT... విజయవంతమైన 2వ వారం



శాంతి 70 MM A/C నారాయణగూడ 11.15, 2.15, 6.00, 9.00 PM

అర్జున్ -కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
రాజధాని కాంప్లెక్స్ -దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
వైజయంతి-నాచారం 11.00, 2.00, 6.00, 9.00
అలంకార్ (ప్రతాప్) -లంగర్‌హౌస్ 11.00, 2.00, 6.00, 9.00
ప్రశాంత్-సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సత్యం - అమీర్‌పేట్ 11.30, 2.30, 6.30, 9.30

ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.50, 1.45, 4.40, 7.40, 10.30PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50, 1.45, 4.50, 7.40, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.50, 1.50, 4.50, 7.40, 10.30 PM
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.30, 3.00, 8.30, 11.00 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.10, 4.30, 7.45PM
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.10, 1.35, 4.25, 5.00, 7.55, 10.50PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.10, 1.35, 4.25, 5.20, 8.10, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.00, 11.00, 12.50, 1.35, 4.25, 7.40, 8.00, 10.30, 10.50PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM, 6.15PM
ASIAN రాధిక- కాప్రా 1.50, 4.45, 7.40, 10.30 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.30, 6.30PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 12.50, 4.50, 7.40, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 10.15, 1.15, 4.00, 7.20, 10.00PM
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 9.30, 12.20, 4.45, 7.40, 11.00 PM
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.40, 12.20, 4.30, 6.40, 7.20, 9.30PM
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 9.35, 12.20, 1.35, 5.00, 7.50 PM
లక్ష్మీకళ- మూసాపేట్ 11.00, 2.15, 6.00, 9.30
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.15, 2.00, 9.00 PM
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 4.45 PM, 4.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30, 1.15, 4.30, 7.30, 10.15PM
Cinetown సినీటౌన్ - మియాపూర్ 2.30, 6.15, 9.30PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45, 7.15, 10.15PM
సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 1.50, 4.45, 7.40, 10.25PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.20, 2.10, 5.00, 7.50, 10.40PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 1.50PM, 7.30PM, 10.20PM
SVC ప్రతిమా -కరీంనగర్
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.45, 1.50, 4.35,7.40, 10.20PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50, 1.45, 4.40, 7.30, 10.20

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
ASIAN గీత - నిజామాబాద్
ఎస్2 సినిమాస్- వరంగల్

వరంగల్ జిల్లా
జెమిని కాంప్లెక్స్- వరంగల్
విజయ - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట్
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం జిల్లా
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గా - అశ్వారావుపేట్
లక్ష్మి శ్రీనివాస - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్ జిల్లా
మమత - కరీంనగర్
శ్రీరామ - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి

నటరాజ్ - హుజురాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర - కోరుట్ల

నిజామాబాద్ జిల్లా
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
రామ - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూల్
సత్యలక్ష్మి - అచ్చంపేట్
మనోహర్ - నారాయణపేట్
భువనేశ్వరి - ఐజా

నల్గొండ జిల్లా
తిరుమల- నల్గొండ
సూర్యాపేటరూరల్‌ః 65 నెంబర్ జాతీయ రహదారిపై మద్యం తాగి వాహనాలు నడపరాదని, తాగి వాహనాలు నడిపి పట్టుపడుబడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ప్రకాష్‌జాదవ్ అన్నారు. శనివారం రూరల్ పోలీస్‌స్టేషన్ తనికి చేసి, రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి పోలీస్‌స్టేషన్‌ను తనికి చేస్తామని, అందులో భాగంగా కోదాడ, హుజూర్‌నగర్, రూరల్ పోలీస్‌స్టేషన్‌ను తనికి చేశామన్నారు. అధేవిధంగా నూతన సంవత్సర వేడుకలు ఇంట్లో జరుపుకోవాలని, తాగి రోడ్లపై న్యూసెన్స్ చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా తల్లి తండ్రులు పిల్లలపై జాగ్రత్త వహించాలన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, టేకుమట్ల, జనగాం క్రాస్‌రోడ్డులో అర్ధరాత్రి తనికిలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మద్యం మత్తులో వాహనాలు నడుపరాదు పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేశ్వర్‌రావు, రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, ఎఎస్సై నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2017లో పెరిగిన అగ్నిప్రమాదాలు

- డీఎఫ్ఓ యజ్ఞనారాయణ
- ఉమ్మడి జిల్లాకు 3ఫైర్‌స్టేషన్లు


మాట్లాడుతున్న యజ్ఞనారాయణ

నల్లగొండ క్రైం : 2017లో అగ్ని ప్రమాదాలు పెరిగాయని డీఎఫ్ఓ యజ్ఞనారాయణ తెలిపారు. శనివారం ఫైర్ స్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో 2016లో 938 అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. 2017లో 1116 ప్రమాదాలు చోటు చేసుకున్నాయని చెప్పారు. ఈ ఏడాది అగ్ని ప్రమాదాల్లో రూ.18 కోట్ల 62 లక్షల 30వేల500 మేర నష్టం వాటిలిందని తెలిపారు. రూ.61 కోట్ల 9లక్షల 5 వేల ఆస్తులను కాపాడగలిగమని చెప్పారు. వీటికి తోడు ఈ ఏడాది సంభవించిన ప్రమాదాల్లో 21మంది మృతిచెందగా 22 మందిని ప్రాణపాయం నుంచి రక్షించమన్నారు. అగ్నిప్రమాదల నివారణపై 409 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించమన్నారు. ఇతర విభాగాలలో డ్యూటీలు నిర్వహించడం ద్వారా రూ.2లక్షల 37వేల 600 సంపాదించినట్లు తెలిపారు. ఎన్‌ఓసీ ద్వారా ప్రభుత్వానికి రూ.9లక్షల 90వేల 340పాటు, లైసెన్స్‌ల ద్వారా రూ.లక్ష 37 వేల 500 ఆదాయం వచ్చిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు 3నూతన ఫైర్ స్టేషన్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

ఫైర్ సిబ్బందికి పలు పథకాలు .... : 2017లో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఫైర్ సిబ్బందికి రెండు ఉత్తమ సేవ పథకాలు, 2సేవా పథకాలతోపాటు కలెక్టరు చేతుల మీదుగా 31మంది ప్రశంస పత్రాలు అందుకున్నట్లు తెలిపారు. మరింత బాధ్యతగా పని చేస్తామన్నారు.



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

ఫసల్ బీమాకు నేటితో ఆఖరి రోజు

- ప్రతికూల పరిస్థితుల్లో రైతుకు ఆసరా
- ప్రీమియం చెల్లింపునకు రైతులు త్వరపడాలి

నేరేడుచర్ల : ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం రైతులకు భరోసా కల్పిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ పథకానికి శ్రీకారం చుట్టాయి. యాసంగి పంటల సాగుకు సిద్ధమవుతున్న అన్నదాతలకు ఈ పథకం వర్తిస్తోంది. ప్రతికూల పరిస్థితులు ఎదురై పంటలు నష్టపోయిన రైతులకు తగిన పరిహారం ఇవ్వడం కోసమే ఈ పథకం అమలు చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలకు బీమా చేయించడం వల్ల రైతులు మనోధైర్యంగా ఉండటంతో పాటు ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. మరో ఒక్క రోజులో అంటే ఈనెల 31వ తేదీ వరకు ప్రీమియం చెల్లింపు సమయం ముగియనుంది.

యాసంగిలో బీమా అవసరం

యాసంగిలో వరి పంటకు బీమా ప్రీమియం తప్పని సరిగా చెల్లించుకోవాలని అధికారులు సూచించారు. వరికి రూ. 29వేలు బీమా మొత్తంగా నిర్ణయించింది. రైతులు తమ వాటాగా ఏకరాకు రూ. 435 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. నారు మల్లు వేసిన నాటి నుంచి పంట చేతికి వచ్చే వరకు చోటు చేసుకునే నష్టానికి పరిహారం చెల్లిస్తారు. గత కొంత కాలంగా రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలోనే ఈదురు గాలులు, వడగండ్ల వాన, తూపాన్ వల్ల పంటనష్టం వాటిల్లుతుంది. ఈ సీజన్‌లో పంట ప్రీమియం చెల్లించుకుంటే నష్టం వాటిల్లిన పంటకు బీమా కంపెనీ నుంచి 25 శాతం పరిహారం అందజేస్తారు.

ఇవీ నిబంధనలు

వాతావరణ ఆధారిత బీమా పథకం మాదిరిగానే ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం అమలు చేస్తారు. బ్యాంకుల్లో రుణం తీసుకునే ప్రతి రైతు ఈ పథకంలో చేరాల్సి ఉంటుంది. రుణం తీసుకున్న రైతు సాగు చేసే పంటలకు సంబంధించిన ప్రీమియాన్ని రుణంలో మినహాయించి బీమా కంపెనీకి చెల్లిస్తారు. బీమా చేయాలనుకునే రైతులు చోళమండలం ఎమ్ఎజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో డీడీ తీసి ప్రీమియాన్ని చెల్లించాలి. రుణాలు పొందని కౌలు రైతులు ఎంపిక చేసిన పంటలకు బీమా చేసుకోవచ్చు. గాలివాన, వడగండ్లవాన, అనావృష్టి, పంటలు నీటిమునిగిపోవడం, తెగుళ్లు, ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు పరిహారం చెల్లిస్తారు. ప్రతికూల వాతావరణంలో పంటలకు సాగు చేయనప్పుడు అన్నదాతలకు 25శాతం పరిహారం దక్కుతుంది. పంట సాగు సమయంలో మధ్యలో ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు అధికారులు అంచనా నివేదిక ఆధారంగా 25శాతం ముందస్తుగా రైతుకు నగదును అందించడానికి అవకాశం ఉంటుంది. పంటల కోతలకు 14 రోజుల మందుగా తుఫాన్, వరదల వల్ల నష్టం జరిగితే తగిన పరిహారం అందుతుంది.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



రైతులు ఫసల్ బీమా యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి. వరి పంటకు ఈనెల 31తో గడువు ముగిస్తుంది. యాసంగి సీజన్‌లో పంటనష్టం వాటిల్లే అవకాశం ఉంటుంది. ముందు జాగ్రత్తగా రైతులు బీమా చేయడం వల్ల నష్టపరిహారంతో కొంత మేరకైనా పరిహారం అందుతుంది. ఎకరాకు ప్రీమియం కూడా పెద్దగా లేకపోవడం వల్ల రైతులు అందరూ తప్పని సరిగా ఫసల్ బీమాయోజన చేసుకోవాలి.

– శ్రీనివాస్, వ్యవసాయాధికారి నేరేడుచర్ల



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

నాగిరెడ్డిగూడెంలో ప్రత్యేక అంశాలపై అవగాహన

పాలకవీడు : మండలంలోని నాగిరెడ్డిగూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రత్యేక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన నిర్వాహక కమిటీ సభ్యులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి స్థానిక అధికారులకు పలు అంశాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు తక్కువ ఖర్చుతో పంచాయతీల అభివృద్ధి, పలు థీమాటిక్ అంశాలపై వార్డు సభ్యులకు, అధికారులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తిపాక రాధాసైదిరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, అంగన్‌వాడీ టీచర్ ధనలక్ష్మి, ఆశ వర్కర్లు, సమభావన సంఘం మహిళలు పాల్గొన్నారు.



రోడ్లు శుభ్రం చేస్తున్న కార్మికులు

రెయిన్ సిమెంట్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛపక్వాడా

మేళ్లచెర్వు : మండల పరిధిలోని రామాపురం రెయిన్ సిమెంట్స్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛపక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఆవరణతో పాటు రామాపురం నుంచి కప్పలకుంటతండా వరకు రోడ్డుకిరువైపులా కంపచెట్లను తొలగించి రహదారులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సీనియర్ జీఎం బాలనాగయ్య, అధికారులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ

- రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్రను పోషించడంలో విఫలం అయిందన్నారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బా భాగ్యారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, భిక్షం, కృష్ణయ్య, అచ్చమ్మ, నరినాయక్, చంద్రారెడ్డి, భిక్షమయ్య, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

సారా స్వాధీనం

మేళ్లచెర్వు : చింతలపాలెం నుంచి మేళ్లచెర్వుకు అక్రమంగా తరలిస్తున్న 10లీటర్ల సారాను శనివారం పోలీసులు పట్టుకున్నారు.

ఈ సందర్భంగా సారాతో వెళ్తున్న దాసు వెంకయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : ఎంఈఓ

హుజూర్‌నగర్‌టౌన్ : విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఎంఈఓ లక్ప్తినాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడిక కలిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, చదివిన పాఠశాలకు మంచి పేరును తీసుకుని రావాలన్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రావు, ఆండాలు, రాజు, సుదర్శన్‌రావు, ఉపేందర్, ముంతాజ్, శైలజ, దీనారాణి, శ్రీనివాస్, ప్రదీప్, శేఖర్, మున్నీ, శ్రీలేఖ, జ్యోతి పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌టౌన్ : విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్వపరిపాలన దినోత్సవం

నేరేడుచర్ల : మండలంలోని మేడారం ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. పలు విద్యార్థులు రాజకీయ నాయకులుగా, అధికారులుగా వేషధారణ ధరించి పలువురుని అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు ఎల్లయ్య, సతీష్ పాల్గొన్నారు.



నేరేడుచర్ల : మేడారం పాఠశాలలో...

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస వేడుకలు

మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని వేంకటేశ్వర, రామాలయాలతో పాటు మండల పరిధిలోని రేవూరు, రామాపురం, కందిబండ గ్రామాల్లోని వైష్ణవాలయాలలో పదిహేనవ రోజు శనివారం ధనుర్మాస వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా అమ్మవారికి తిరుప్పావై పాశురపఠనం, అభిషేకాలు, అర్చనలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, వేదాంతం ప్రసాదాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

గ్రామజ్యోతి కమిటీలకు అవగాహన సదస్సు

చింతలపాలెం : మండల పరిధిలోని కిష్టాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చింతపల్లి సరోజనసైదులు ఆధ్వర్యంలో జీపీటీసీ ఫంక్షనల్ కమిటీ సభ్యులకు ఎంఓటీలు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఓటీలైన హనుమంతరావు, నర్సింహారావు ఒక రోజు శిక్షణ కార్యాక్రమంలో భాగంగా ఏడు కమిటీలైన వైద్యం, పౌష్టికాహారం, విద్య, వ్యవసాయ, సామాజిక భద్రత పేదరికం నిర్మూలన, సహజ వనరులు, తాగునీరు పారిశుధ్యం, మౌలిక స దుపాయాలు వంటి పలు అంశాలపై జీపీటీసీ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గొల్లపూడి సౌభాగ్యం, నాగూలు, సంఘబంధం అధ్యక్షురాలు కుమారి, సాక్షర భారతి టీచర్లు రామారావు, సైదమ్మ, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



కమిటీ సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ఎంఓటీ నర్సింహారావు

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం పొనుగోడు గ్రామ కమిటీ



భద్రయ్యకు నియామక పత్రం అందజేస్తున్న సైదాచారి

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ పర్వతం సైదాచారి శనివారం విలేకరులకు తెలపారు. ఈ కమిటీలో గ్రామాధ్యక్షుడిగా తుంగతుర్తి భద్రయ్యాచారి, ఉపాధ్యక్షుడిగా శ్రీపాది వెంకటాచారి, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణచారి, కోశాధికారిగా టి.శన్ముఖచారి, సహాయ కోశాధికారిగా లవణ్‌కుమార్‌చారిని ఎంపిక చేసినట్లు తెలిపారు.

మత్స్యకారుల మహాగర్జనను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : జనవరి 5న శంషాబాద్‌లో మత్స్యకారుల మహాగర్జనను విజయవంతం చేయాలని మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో మాజీ ఎమ్మెల్సీ వృత్తిదారుల రాష్ట్ర కన్వీనర్ చెరుపల్లి సీతారాములు మహాగర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మేకబోయిన శేఖర్, మామిడి సైదులు, రోషపతి, వెంకన్న, అంజయ్య, నాగేందర్‌రావు, రాంబాబు, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, వీరబాబు, సాయికుమార్ పాల్గొన్నారు.

28కరెంట్ స్తంభాలు అందజేత

మఠంపల్లి : మండలంలోని కాల్వపల్లి తండాలో నిరంతరం విద్యుత్ సమస్యలు ఉంటుండడం వల్ల గ్రామానికి చెందిన స్పందన యూత్ స్పందించి ఎంపీటీసీ నాగునాయక్ సహాయంతో దీన్‌దయాల్ గ్రామవిద్యుత్ యోజన పథకం కింద తండాకు 28 కరెంట్ స్తంభాలను వేయించుకున్నట్లు స్పందన్ యూత్ అధ్యక్షుడు భరత్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన యూత్ ఆధ్వర్యంలో తండాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు రంగానాయక్, రాజేష్‌నాయక్, రవినాయక్, నరసింహ, శ్రీనునాయక్, హుస్సేన్, సురేష్‌నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్పందన యూత్ సభ్యులు

నూతన సంవత్సర కొనుగోళ్ల సందడి

- గ్రీటింగ్‌కార్డులు, రంగులకు గిరాకీ

నేరేడుచర్ల : మార్కెట్లో కొత్త సంవత్సరం కొనుగోళ్ల సందడి నెలకొంది. 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు జనం ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. ఈ దిశలో గ్రీటింగ్‌కార్డులు, రంగులకు భలే గిరాకీ పెరిగింది. విభిన్నమైన, వినూత్నమైన గ్రీటింగ్ కార్డులు మది దోచేస్తుండగా అలంకరణల కోసం వివిధ రకాల రంగుల ప్రపంచాన్ని దర్శింపజేస్తున్నాయి. వారం రోజుల నుంచే నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా మరోవైపు విదేశాల్లో, స్వదేశంలోనే దూరప్రాంతాల్లో ఉన్న మిత్రులకు, బంధువులకు, ఆత్మీయులకు శుభాకాంక్షలు వెల్లువ ప్రారంభమైంది. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఫోన్, ఇంటర్నెట్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా అడ్వాన్స్ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పేసుకుంటున్నారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని కోరుతూ తమ మదిలోని భావాలను పంచుకుంటున్నారు. పలు రకాల సూక్తులు, సందర్భోచిత వాక్యాలున్న అందమైన గ్రీటింగ్ కార్డ్సు కొనుగోలు చేసి నచ్చిన వారికి పంపుతున్నారు. కార్డు ఓపెన్ చేయగానే వెలికం చెప్పే కార్డులకు చాలా ఆదరణ చూపుతున్నారు. ముఖ్యంగా విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు సాయంకాలం తీరికగా కార్ట్స్ కొనుగోలు చేసి ఉదయం పాఠశాలల్లో తమ మిత్రులకు, ఉపాధ్యాయులకు పంచుతున్నారు. ఎవరికెన్ని వస్తున్నాయో చూసుకుంటూ మురిసిపోతున్నారు. కొందరు పెద్దవారు, వ్యాపార సంస్థల కార్యాలయాలు నిర్వహిస్తున్న వారు సైతం ఆయా పేర్లపై ప్రత్యేకంగా ప్రింటింగ్ ప్రెస్‌లలో కార్డులు ముద్రించి పంచుతుండటం విశేషం.


కొత్త సంవత్సరం సందర్భంగా రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

జోరుగా విక్రయాలు

ఇక రంగుల కొనుగోళ్లు సరేసరి, మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద, జాన్‌పహాడ్, రామాపురం రోడ్డులో రంగుల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. న్యూ ఇయర్ రోజు తమ ఇళ్లలోగిళ్లను రంగులతో నింపేందుకు మహిళలు ఆసక్తి కనబరుస్తున్నారు. నాణ్యత, రంగుల తీరు, ధరలను బట్టి ఒక్కో రంగు తులం 5 రూపాయల నుంచి 15 రూపాయల వరకు, ఆయిల్ మెరుపులు రంగులైతే 10 రూపాయల నుంచి 20 రూపాయల వరకు ధర పలుకుతున్నాయి. ముగ్గులు వేయడానికి సాంచాలు కూడా అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నారు. న్యూఇయర్ పేరు మీద వ్యాపారం బాగా సాగుతుందనే నమ్మకంతో హైదరాబాద్ నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. అమ్మకాల కొనుగోళ్లపై అటు వ్యాపారులు ఇటు వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


గోరటి వెంకన్నను సన్మానిస్తున్న సైదులు

గ్రంథాలయాలు మహోన్నత దేవాలయాలు

- రచయిత, గాయకుడు గోరటి వెంకన్న

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : గ్రంథాలయాలు మహోన్నత దేవాలయాలని వీటిని పాఠకులు, విద్యార్థులు వినియోగించుకుని మహోన్నత శిఖరాలకు ఎదగాలని ప్రజా, జానపద రచయిత, గాయకుడు గోరటి వెంకన్న అన్నారు. శనివారం పట్టణంలోని గ్రంథాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గుండ్లపల్లి సైదిరెడ్డి, గ్రంథాలయాధికారి మండవ వీరస్వామి, కనకారెడ్డి, మున్నా, రామలింగయ్య, లక్ష్మి, శ్రీనివాస్, భానుప్రకాశ్‌రెడ్డి, అభిపవన్, నాగరాజు, ప్రకాశ్, మధు పాల్గొన్నారు.

ఆటో స్టార్టర్లను తొలగించాలి : ఎంపీడీఓ


వేపలసింగారంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకరయ్య

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : ఆటోస్టార్టర్లను తొలగించి భూగర్భజలాలను కాపాడాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని వేపలసింగారం, లక్కవరం, గోపాలపురం గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జనవరి 1నుంచి 24గంటల కరెంటును ఇస్తుండటంతో ఆటోస్టార్టర్ల వల్ల నీరు ఎక్కువ వృధా అయ్యే అవకాశం ఉందన్నారు. దీని వల్ల కరెంటు కూడా అదనంగా ఖర్చయ్యే అవకాశం ఉందన్నారు. సమావేశంలో సర్పంచులు కలకంద జయరాజు, చామకూరి గురుపాదం, చీకూరి రాజు, అనీల్‌కుమార్, గిరిజాకుమారి, శ్యాంకుమార్, ప్రజలు పాల్గొన్నారు.

సారా అమ్మితే పీడీయాక్ట్ పెడతాం

- ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్


మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : సారాను కాసినా, అమ్మినా, బెల్లం, పటికను విక్రయించినా పీడీయాక్ట్ పెడతామని ఎక్సైజ్ సీఐ కె. శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 346 కేసులను నమోదు చేయగా 375మందిని అరెస్టు చేశామన్నారు. 1,365 లీటర్ల సారాను, 19,095 లీటర్ల పానకం ధ్వంసం చేశామన్నారు. 2,920 కేజీల బెల్లం, 844 కేజీల పటికను స్వాధీనం చేసుకుని 501 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. 14 వెహికల్స్‌ను సీజ్ చేశామన్నారు. 7 మండలాల్లో 150 మంది సారా అమ్మకాలు ఆపేసిన వారిలో 73మందికి రూ.2 లక్షల చొప్పున ఉపాధిని కల్పించామని వీరిలో ఎస్టీలు–19, బీసీలు 45, ఎస్సీలు 9 మంది ఉన్నారన్నారు. 73మందిలో ఇద్దరు మరలా సారా విక్రయాలు చేస్తుంటే వారిని అరెస్టు చేసి రూ. 1,10,000 రికవరీ చేశామన్నారు. 15 మంది విక్రయాలకు పాల్పడుతున్నారని తెలుస్తోందని త్వరలో వీరిపై పీడీ యాక్టును పెట్టనున్నామని తెలిపారు. హుజూర్‌నగర్‌లోని కిరాణ దుకాణాల్లో సారాకు బెల్లం అమ్ముతున్న 17 మంది వర్తకులను బైండోవర్ చేశామని మిగిలిన మండలాల్లోని కిరాణ దుకాణాల్లో సారాకు బెల్లం ను అమ్ముతున్న వారిని త్వరలో బైండోవర్ చేస్తామన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

- ఎంపీపీ ఝూమా చోక్లానాయక్


వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ ఝూమా

మేళ్లచెర్వు : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని దాన్ని అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయులే విద్యార్థుల మదిలో చిరస్థాయిలో నిలిచిపోతారని ఎంపీపీ భూక్యా ఝూమాచోక్లానాయక్ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పని చేసి పదవీవిరమణ పొందిన జీ. వెంకటేశ్వర్లు సన్మానసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావిభారత పౌరుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉందన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తథ్యమని, పదవీకాలంలో బాధ్యతగా పనిచేసే వారు చిరకాలం గుర్తుంటారన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. కార్యక్రమంలో మేళ్లచెర్వు, మఠంపల్లి ఎంఈఓలు సైదానాయక్, ఛత్రునాయక్, ప్రధానోపాధ్యాయులు లతీఫ్, భాస్కర్‌రెడ్డి, డీఎస్పీ ప్రసాదరావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, విద్యాకమిటీ అధ్యక్షుడు దార్ల దానయ్య, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పీఆర్ ఏఈ ఇంద్రసేనారెడ్డి పదవీవిరమణ సన్మానసభ జరిగింది. ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అప్పారావు, ఎంపీపీ భూక్యా ఝూమాచోక్లానాయక్, ఈఓఆర్డీ గ్యామా, సర్పంచులు బిక్షీ, సైదేశ్వర్‌రావు, రుక్కయ్య, కర్నె ప్రతాపరెడ్డి, పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


13వ వార్డులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

ప్లాస్టిక్ బ్యాగ్‌లను వాడొద్దు

- నగరపంచాయతీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : నిషేధిత ప్లాస్టిక్ బ్యాగ్‌లను వాడవద్దని నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని 13వ వార్డులో స్వచ్ఛసర్వేక్షణ్–2018 కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన చేయడం మానుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల రోగాలను అరికట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం కోసం స్వచ్ఛత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ కె. నర్సింహా, కౌన్సిలర్ తేజావత్ రవినాయక్, వల్లపుదాసు ఎల్లమ్మ, కృష్ణ, చింతకాయల రాము, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్ ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మేళ్లచెర్వు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎస్టీయూ–టీఎస్ డైరీ, క్యాలెండర్లను ఎంపీపీ భూక్యా ఝూమాచోక్లానాయక్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదానాయక్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముక్కా మధుసూదన్, మండలశాఖ అధ్యక్షులు గోవిందనాయక్, రాంరెడ్డి, ఇర్ల లచ్చిరెడ్డి, గోపి, జిల్లా ఉపాధ్యక్షుడు ఒరుగంటి నాగేశ్వర్‌రావు, హేమలత, వెంకటనారాయణ, రవీందర్, శ్రీనివాస్, జయరాం, సతీష్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి

పాలకవీడు : నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి మండల ప్రజలను కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను గ్రామాల్లో ప్రశాంతంగా జరుపుకోవాలని, రహదారుల వెంట మద్యం సేవించడం, ఈవ్‌టీజింగ్ వంటి చర్యలకు పాల్పడవద్దని, అర్ధరాత్రి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం బాణాసంచా కాల్చడం వంటివి చేయవద్దని ప్రజలను కోరారు. గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు జరిగితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వారాంతపు ఆదాయం లెక్కింపు


మఠంపల్లి : పవిత్ర పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనృసింహుని వారాంతపు ఆదాయాన్ని శనివారం లెక్కించగా వైకుంఠ ఏకాదశి ఉత్సవంతో కలిపి రూ. 3,03,416ల ఆదాయం వచ్చినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, ఈఓ కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆదాయం దర్శన టిక్కెట్లు, లడ్డూ విక్రయాలు, తదితర ప్రత్యేక సేవల ద్వారా వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రీబాయిపూలే జయంతి పురస్కరించుకొని ముగ్గురికి ఉత్తమ అవార్డులు

మఠంపల్లి : సావిత్రీ బాయిపూలే జయంతిని పురస్కరించుకొని మండలానికి చెందిన ముగ్గురికి ఉత్తమ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు, జిల్లా కన్వీనర్ దీద వెంకన్న శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జనవరి 3న వరంగల్ జిల్లా హన్మకొండటౌన్ అంబేద్కర్ భవన్ ఆడిటోరియంలో జరుగు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, బీసీ సంఘం నాయకులు ఆర్.కృష్ణయ్య హాజరవుతారని వారి చేతులమీదుగా రాష్ట్ర వ్యాప్తంగా 187మందికి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. మఠంపల్లికి చెందిన విద్యారంగంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కాలేజీ ప్రిన్సిపాల్ అంబడిపూడి శారద, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, కళారంగంలో గుంటి పిచ్చయ్యను ఎంపిక చేసినట్లు తెలిపారు.


గుంటి పిచ్చయ్య


అంబడిపూడి శారద


విజయకుమారి

ఉర్సుఉత్సవాల నాటికి బస్టాండ్ పునఃప్రారంభం

- కోదాడ డిపో మేనేజర్ మూర్తి

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను జనవరి 25 నుంచి ప్రారంభమయ్యే జాన్‌పహాడ్ ఉర్సుఉత్సవాల నాటికి పునఃప్రారంభిస్తామని కోదాడ డిపో మేనేజర్ మూర్తి తెలిపారు. శనివారం బస్టాండ్ పునరుద్ధరణ పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో నిరుపయోగంగా మారిందని, జాన్‌పహాడ్ ఉర్సుఉత్సవాల నాటికి ప్రతి బస్సు బస్టాండ్‌లోకి వచ్చి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈయన వెంట వజ్రపు శ్రీనివాస్, కొంతం ఆదిరెడ్డి ఉన్నారు.


బస్టాండ్‌లో పునరుద్ధరణ పనులను చేయిస్తున్న అధికారులు

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

సుబ్బారావు కుటుంబానికి ఆర్థిక సాయం



సుబ్బారావు కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న ఎంఈఓ సలీంషరీఫ్

నడిగూడెం : మండల పరిధిలోని కొత్త చాకిరాల ప్రాథమిక పాఠశాలలో పార్ట్‌టైం స్వీపర్‌గా పనిచేసి అనారోగ్యంతో మృతి చెందిన తూము సుబ్బారావు కుటుంబానికి శనివారం మండల ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో రూ.24వేలు కటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈ ఓ సలీంషరీఫ్, నిర్మల, బి శ్రీనివాసరావు, పురుషోత్తంరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఖలీల్ హమ్మద్, ధనమూర్తి పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ అభినందనీయం : శ్రీనివాస్

కోదాడ టౌన్ : సంచారు జాతుల వారికి దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని మున్సిపల్ వైస్‌చైర్మన్ తెప్పని శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో మిత్రుడు కడారి నరేందర్ జ్ఞాపకార్థం తన స్నేహితులు శనివారం దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విందులు, వినోదాలకు దుబార ఖర్చు చేస్తున్న ఈ రోజుల్లో పేదలకు సాయం చేయాలనే ఆలోచన రావడం మం చి పనిన్నారు. ఈ సందర్భంగా స్నేహితులు నాగేందర్, శివ, మహేష్, అర్జున్‌లను అభినందించారు. సమాజాభివృద్ధిలో పాలు పంచుకొని పేదలను ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాస్కర్, లక్ష్మీనారాయణ, నిఖిల్, బార్గవ్, శ్రీకాంత్, యశ్వం త్, అలైఖ్య, మానస, సునిత, స్వప్న పాల్గొన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్

దుప్పట్ల పంపిణీ

కోదాడ రూరల్ : పట్టణ పరిధిలోని వృద్ధులకు, భిక్షాటన చేసి జీవించువారికి ఐక్యకులాల వేదిక అధ్యక్షుడు పంది తిరపతయ్య శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక చలితో యాచకులు, వృద్ధులు బ్బంది పడుతున్నారని వారి ఆదుకునేందుకు దుప్పట్లు పంపిణీ చేసిన్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని బస్‌స్టాండ్ ప్రాంతం, రంగాథియేటర్ పరిసర ప్రాంతాల్లో పలువురుకి దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన మిత్రులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలే ముఖ్యం : బీక్యానాయక్

మోతె : పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలే ముఖ్యమని పశువైద్యాధికారి డాక్టర్ బీక్యానాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రాంపురంతండా, విభలాపురం గ్రామంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడుతూ రోగా లక్షణాలు పశువుల కాళ్ల డిక్కలు, నోరు చేడిపోవడం, కడుపులో వ్యాపించి పశువులు మేత మేయకుండా చనిపోమ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ వ్యాధి నివారణకు ముఖ్య కారణం టీకాలే అన్నారు. టీకాలు వేయడం ద్వారా పశువులకు ఎలాంటి రోగాలు రాకుంట ఉంటాయన్నారు. ఈ వ్యాధి రాకుండా ముందుగా సంవత్సరానికి రెండు సార్లు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ టీకాలు వేయడం ద్వారా పశువులు కూడ ఆరోగ్యకరంగా ఉంటాయన్నారు.

ఈ గ్రామాల్లో తెల్ల, నల్లపశువులు మొత్తం 1272 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ప్రతి రైతు అందుబాటులో ఉండి పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది మల్లయ్య, నరేష్, అమల, గోపాల మిత్ర, రైతులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాల పంపిణీ

కోదాడ రూరల్ : మండల పరిధిలోని యర్రవరం, నల్లబండగూడెం, తమ్మరబండపాలెంలో శనివారం పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో ఆవులకు, బర్రెలకు గాలికుంటు టీకాలు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి ఆర్. నాగేంద్రబాబు మాట్లాడుతూ పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పాడిరైతులు, సిబ్బంది జానయ్య, సైదలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి : సర్పంచ్

కోదాడ రూరల్ : గ్రామ జ్యోతి కమిటీలు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ బ్రహ్మం అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మీపురం పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామజ్యోతి కమిటీల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీఓటీలు రాజేష్, భగతలు పారిశుధ్యం, ఆరో గ్యం, విద్య, నగదురహిత లావాదేవీలపై గ్రామ జ్యోతి కమిటీలకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాబిన్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



రామలక్ష్మీపురంలో గ్రామజ్యోతి కమిటీకి అవగాహన కలిగిస్తున్న టీఓటీ రాజేష్

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి : ఎస్‌ఐ



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ నగేష్

మునగాల : ప్రమాదాల్లో గాయపడిన వారికి, రక్తం తక్కువ ఉండి ప్రాణాలు కోల్పోయ్యే వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్‌ఐ నగేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో తంగెళ్ల మహేష్ మెమోరియల్ సౌజన్యంతో సూర్యాపేట రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో కోట్ల జనాభా ఉండి కూడారక్త దానం చేసే దాతలు ముందుకు రాకా చాలామంది మృత్యువాతపడుతుండడం దురదృష్టకరమన్నా రు. కార్యక్రమంలో జీజేపీ నాయకులు కృష్ణప్రసాద్, ఉపాధ్యాయులు పప్పుల వీరబాబు, డాక్టర్ ఆంజనేయులు, స్టాఫ్‌నర్సు శశికళ, మెమోరియల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో నూతన సంవత్సర వేడుకలు

అనంతగిరి : మండల కేంద్రంలోని చైతన్య స్టార్‌కిడ్స్ పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు నిర్వ హించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాంమోహన్‌రావు కేక్‌కట్ చేసి విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ విద్యార్థులు చదువులలో రాణించి గొప్ప వేడుకలను జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో డీన్ జనార్దనాచారి, ఉపాధ్యాయులు సత్యం, భువన, నాగేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'లబ్ధిదారులకు సబ్సిడీ విడుదల చేయాలి '

కోదాడ టౌన్ : బీసీ కార్పొరేషన్ ద్వార 2015-16 సంవత్సరానికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు సబ్సిడీ విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధికార ప్రతినిధి మండవ చంద్రయ్య కోరారు.

శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ భిక్షునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అనంతారపు బ్రహ్మం, సంగిశెట్టి గోపాల్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

- **మోతె :** జనవరి 2న ఎస్టీ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటాచారి అన్నారు. శనివారం మండలపరిషత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 21న జరగాల్సిన ఎస్‌బీఐ, ఏపీజీవీబీ బ్యాంక్‌లకు పరిధిలకు సంబంధించిన ఇంటర్వ్యూ వాయిదా పడడంతో తిరిగి జనవరి 2న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం మోతె, బుర్కచర్ల, రాఘవాపురం, హుస్సే నబాద్, రావిపహాడ్, మధ్యాహ్నం సిరికొండ, లాల్‌తండా, విభలాపురం గ్రామాలకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.
- **అనంతగిరి :** నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ మంజునాథ రెడ్డి అన్నారు. శనివారం 'నమస్తే తెలంగాణ' తో మాట్లాడుతూ ఆదివారం నుంచి సోమవారం సాయంత్రం వరకు మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. డీజేలకు అనుమతి లేదని, గ్రామాలలో మైక్‌ల ద్వారా పెద్ద శబ్దాలతో పాటలను ప్లే చేసిన సహించేది లేదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వేడుకలను జరుపుకోవాలని సూచించారు.
- **నడిగూడెం :** జనవరి 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న ధర్మ దీక్షను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీంషరీఫ్, ఖలీల్ హ మ్మద్, ధనమూర్తి, శ్రీనివాసరావు, రామిని సతీ ష్, పర్వతాలు, వెంకటరెడ్డి, నక్కాశ్రీను పాల్గొన్నారు.
- **కోదాడ రూరల్ :** మండల పరిధిలోని శనగల రాథకృష్ణ మానసిక వికలాంగుల సేవాశ్రమం లో కోమరబండ గ్రామ టీఆర్‌ఎస్ నాయకులు మామిడి రామారావు దివ్యశ్రీల దంపతులు కుమారుడు జానకిశివరాఘువేంద్రఅశ్వద్ మొదటి పుట్టినరోజు వేడుకలు శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భదంగా కేక్‌కట్‌చేసి విద్యర్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బంధువులు, మిత్రులు, సంస్థ నిర్వహాకులు శనగాల రాథాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

సేల్స్ రిప్రజెంటేటివ్ కావలెను
శ్రీ కనకదుర్గ శానిటరీ, హార్డ్‌వేర్, పేయింట్స్ & ఎలక్ట్రికల్స్, K.K Road Suryapet. గమనిక : వేతనం రూ. 10,000/- వరకు ఇవ్వబడును. సెల్ : 9912443533
NLG_184370

ప్లాట్లు అమ్మబడును
నల్లగొండ టౌన్ రవీంద్ర నగర్‌లో 200చ.గ. E/P & 300 చ.గ. N/P, వివేకానంద నగర్‌లో 250చ.గ. S/P, అద్దంకి బైపాస్‌లో 533 చ.గ. మరియు 100 చ.గ. కమర్షియల్ ప్లాట్లు అమ్మబడును సం||ప్ర. సెల్ : 9700290206
NLG_

DIRECT FINAL YEAR
★Spot admissions Exams in March Degree / P.G. / Diploma అగ్రి / మైనింగ్ / B.Tech (All) M.Tech/MBA / D.Ed. /B.Ped/M.Phil/Ph.D పూర్తి UGC-Valid for all govt. jobs & Pvt. Cell: 9959068816, 9494622053. WGL.
NTW-187502

FLAT FOR SALE
★నాగోల్ బండ్లగూడెం 200 Ft, మెయిన్ రోడ్ ఆనుకొని 2BHK ఇండిపెండెంట్ హౌస్ కేవలం 26 లక్షలకే, ఘట్‌కేసర్‌లో 33 లక్షలకే ప్రధానమంత్రి ఆవాస్ యోజన, 2.50 లక్షల సబ్సిడి, 80% బ్యాంక్‌లోన్, 9666522029
KMM-

అర్జెంటుగా కావలెను
★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189820

OLD AGE HOME
★శ్రీ క్రిష్ణ ఓల్డ్‌ఏజ్ హోం నందు వృద్ధుల సేవ చేయుటకు స్త్రీ/పు||లు కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. సంప్రదించగలరు Hydలో. Ph: 9666888934/ 9666888932
NT-194982

WANTED
★Wanted District wise Commission Agents to promote Surgical Disposables and Diaper and hand rubs. Viva Medicals. Ph:8977561234.
NT-195119

భూమి కావలెను
భువనగిరి చుట్టుప్రక్కల 10 కి.మీ. పరిధిలో భువనగిరి మరియు చిట్యాల రోడ్‌లో కనీసం 40 Ft. రోడ్ గల సెకండ్ బిట్ అయిన పర్వాలేదు.
5 నుండి 10 ఎకరాల భూమి కావలెను
79894 21064

PLOT FOR SALE
1750 Sq yards, 159 feet, Road side main Road, CHARLAPALLY, NALGONDA Land mark old Petrol Bunk
Call: 9951972222

WANTED
★జాబ్ గ్యారంటీ: మీ జిల్లాలలో నూతనంగా ప్రారంభించిన కం||లో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడర్స్, ఇన్‌చార్జస్, జీ: 18,000/- - 24,000/- రూం+భో|| ఫ్రీ Age: 18-35, 5th, డిగ్రీ. Ph: 9703417043/ 8367642170
NT-174

DTCP APPROVED PLOTS
★ New Launching DTCP Approved Plots Near Yadagirigutta 150 Sq.yds 4,50,000/- Rs Only, this offer outrate customers only. For details & site visit Whatsaap -9032878926
NT-176892

WANTED
★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675.
NT-195426

PLOTS FOR SALE
★ ''ప్రత్యేక ఆఫర్'' క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ|| 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907.
NT-195427

SERVICES
★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822
NT-189822

కోదాడ

ntnews.com ntsuryapet.com

విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలి : ఎంఈఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ గోపాల్‌రావు

మోతె : విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని ఎంఈఓ గోపాల్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏఆర్సీ భవనంలో నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ, ఎస్ఎంసీ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రితీలో విద్యాను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి వివరించారు. విద్యార్థులకు కనీసం చదవడం, రాయడం వచ్చేలా వారికి విద్యను బోధించాలని ఉపాధ్యాయులను సూచించారు. కార్యక్రయంలో ప్రధానోపాధ్యాయులు బీఎల్ఎన్ చారి, కళారాణి, జనార్దన్, చంద్రారెడ్డి, మజీద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

మునగాల : ప్రధానోపాధ్యాలు, ఎస్సెమ్సీ చైర్మన్‌లు, పంచాయతీరాజ్ సభ్యులు పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధవహించి కృషి చేయాలని ఎంఈఓ రామారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన పాఠశాల యాజయాన్య కమిటీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ కమిటీ సభ్యులతో పాఠశాలలో విద్యార్థుల నమోదు, నిధుల వినియోగం తదితర విషయాలను చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్సెమ్సీ చైర్మన్‌లు, ఉపాధ్యాయులు, ఆర్పీలు ఉపేందర్‌రావు, వై.శ్రీనివాసరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి: ఎంపీడీఓ

కోదాడటౌన్ : యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అది వారి వ్యక్తిగత ప్రగతికి దేశాపురోగతికి పునాదని ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన విద్యార్థి పరిశోధన కార్యక్రమంలో ముఖ్య అతిదిగ పాల్గొని మాట్లాడారు. అనంతరం కళాశాల ప్రధానాచార్యులు అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ పరిశోధనల వలన విద్యార్థుల్లో అత్మ విశ్వాసం, భావ వ్యక్తీకరణ, విశ్లేషణ వంటి నైపుణ్యాలు మెరుగు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆసాలయ్య, మాధవి, ఎజ్ కిల్, మల్లేశం, నర్సయ్య, శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరెడ్డి, అప్పారావు, శామ్యూల్, ప్రవీణ్ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో పూజలు

మునగాల : మండల పరిధిలోని బరాఖాత్ గూడెం గ్రామంలోని వేంకటేశ్వర ఆలయంలో శనివారం ద్వాదశి సందర్భంగా, సంవత్సరం చివరి శనివారం, ముక్కోటి ఏకాదశి ముగిం చుకోని ప్రత్యేక పూజలు నిర్వహిం చినట్లు ఆలయ అర్చకులు కందాళ శ్రీనివాసా చార్యు లు తెలిపారు. ఈ సంద ర్భంగా అమ్మవారికి శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్య క్రమంలో గ్రామస్తులు, భక్తులు, చైర్మన్ బొంతు మోహన్‌రావు, ఏనుగుల నాగేశ్వరరావు, ఏఓ వెంకటచలపతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను సన్మానించిన టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి 'ఎర్నేని'



హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న వెంకటరత్నం

కోదాడ, నమస్తే తెలంగాణ : దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. నక్కలగండి ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయా మంత్రులను టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల టీఆర్ఎస్ బాధ్యుడు ఎర్నేని వెంకటరత్నంబాబు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. దేవరకొండ నియోజకవర్గ బాధ్యుడిగా తొలిసారి హాజరైన ఎర్నేని బాబును మంత్రి హరీశ్‌రావు సన్మానించారు. ఆయన వెంట కోదాడ టీఆర్ఎస్ నాయకులు గట్ల కోటేశ్వరరావు, రాయపూడి వెంకటనారాయణ, పట్టణ నాయకులు మేకపోతుల సత్యనారాయణ, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● ఎంపీపీ నాగేంద్రబాబు



కాల్వ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ నాగేంద్రబాబు

చిలుకూరు : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు అన్నారు. మండలపరిధిలోని నాగార్జునసాగర్ ఎడమకాల్వ పరిధిలోని ఎల్-2, ఎల్-3ల కాల్వల మరమ్మతులను శనివారం ఆయన పరిశీలించారు. కాల్వ కట్టలు తెగి చుట్టుప్రక్కల ఉన్న పంటభూములలో నీరు చేరిందని రైతుల గతంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన తూముల మరమ్మతు పనులను శనివా రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో కా ల్వల నిర్మాణం సక్రమంగా లేదన్నారు. సీఎం కేసీఆర్ కాల్వల ఆధునీకరణపై దృష్టి పెట్టారన్నారు. తూముల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే కాల్వకట్టలను పటిష్ఠం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈ చంద్రశేఖర్, మేకపోతుల శ్రీనివాస్, కొండా సోమయ్య, సిరాపురపు భిక్షం పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ పద్ధతులను అలవర్చుకోవాలి



సేంద్రియ ఎరువులను అందజేస్తున్న ఎంపీపీ నాగేంద్రబాబు

రైతులు సేంద్రియ పద్ధతులను అలవర్చుకోవాలని స్థానిక ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు అన్నారు. మండలకేంద్రంలో రైతులకు సేంద్రియ ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ పద్ధతులలో వ్యవసాయం ద్వారా ఒక కంకికి సరాసరి 25 నుంచి 26 పిలకలు ఉన్నాయని ఆయన తెలిపారు. దీంతో 27 నుంచి 30బస్తాల దిగుబడి వస్తుందన్నారు. ఈ సీజన్‌లో దోమపోటును ఎక్కువగా ఉండడంతో దానిని నియంత్రించేందుకు రైతులు కృషి చేయాలన్నారు. అంతేకాకుండా సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా సాగు చేయడం అలవర్చుకోవాలన్నారు. దీంతో అధిక దిగుబడులు పొందడమే కాకుండా ఎరువుల వాడకాన్ని కూడా ని యంత్రించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ దొడ్డా సురేష్‌బాబు, మండల వ్యవసాయాధికారి అందె సతీష్, సొసైటీ సత్యనారాయణ, వీరాస్వామి, నరసింహారావు, వెంకటేశ్వర్లు, భిక్షం, విస్తరణ అధికారులు నాగస్వాతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ఆదరించాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత



వస్త్రాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత

కోదాడటౌన్ : దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని , హస్తకళలు చేనేత వస్త్రాలను ఆదరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత అన్నారు. శనివారం స్థానిక టీటీడీ కాల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన ప్రారభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీరను తయారు చేసిన ఘనత చేనేత హస్తకళాకారులకే దక్కిందన్నారు. ప్రభుత్వంపై ఆదారపడకుండ స్వయం ఉపాధి సంఘం శ్రీకళాభారతి హస్త కళా, చేనేత కళాకారుల సంఘం ఏర్పడి ఉపాధి పొందడం అభినందనీయమన్నారు. అనంతరం అనిత దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంబీసీకులాల జిల్లా అధ్యక్షుడు వంటిపులి నాగరాజు, రుద్రోజు ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



విద్యార్థులను అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత

విద్యార్థులు విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత అన్నారు. స్థానిక సిటి సెంట్రల్ పాఠశాలలో శనివారం శ్రీచాణిక్య అకాడిమి ఆధ్వర్యంలో నిర్వహించిన గాజ్మ నేషనల్ లెవల్ గ్రేడింగ్ టెస్ట్ ఆమె ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గత నెల 26 శ్రీచాణిక్య అకాడమీలో జరిగిన వరల్డ్ నుమెర్సీ చాంపియన్ పరీక్షలో ప్రతిభ కనర్చిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు విద్యార్థి దశ నుంచే పోటి పరీక్షల్లో పాల్గొనడం వలన వారిలో సృజనాత్మకత బయటపడుతుందన్నారు. కార్యక్రమంలో చంద్రిక, ఆరీఫ్ అహ్మద్, చైతన్య, పుష్ప, సరోజ, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

కోదాడ రూరల్ : పట్టణ పరిధిలోని అయ్యప్ప ఆలయం, సన్నిదానం ఆశ్రమంలో దాతల సహకారంతో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు దాతలను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో జూలూరు శ్రీనివాస్‌గీతదేవి, కుమారులు యశ్వంత్, కౌసిక్, మేళ్లచెర్వు మండలం యతిరాజపురంతండా మాజీ సర్పంచ్ కీతవరపు సైదులు, గోలి సైదయ్య, చేరుపల్లి దుర్గయ్యాజయలక్ష్మి, ముదిగొండ కుమారస్వామి ఝాన్సీ దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామూర్తి, ఆశ్రమ నిర్వహాకులు గాలి శ్రీనివాసనాయుడు, బర్మవత్ సీతరాం సింగ్, మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

'అనురాగ్'లో 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్'పై వర్క్‌షాప్

అనంతగిరి : అనురాగ్ కళాశాల సీఎస్ఈ విభాగ విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై శనివారం వర్క్‌షాపును నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన లీప్‌రోబోట్స్ ప్రతినిధులు రూపక్, చంద్రకుమార్ విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. శిక్షణలో భాగంగా 'ఇంటర్నెట్ ఆప్ థింగ్స్', డెమో, ఆర్కిటెక్చర్, ఉపయోగాలు, అప్లికేషన్లు, బ్లాంక్, థింగ్‌స్పీక్ క్లౌడ్ కనెక్టవిటీ వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ శివప్రసాదరావు మాట్లాడుతూ వర్క్‌షాపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణలో సీఎస్ఈ విభాగాధిపతి శ్రీనివాసరావు, టీపీఓ విద్యాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన కేఎల్ఎన్ ప్రసాద్



రాజేశంగౌడ్‌ను సన్మానిస్తున్న కేఎల్ఎన్ ప్రసాద్

కోదాడ టౌన్ : రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశంగౌడ్‌ను మున్సిల్ కౌన్సిలర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్ హైదరాబాద్‌లో శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మాట్లాడుతూ ఆయన గతంలో న్యాయశాఖ మంత్రిగా పనిచేసి ఉత్తమమైన సేవలందించారని కార్పొరేషన్ చైర్మన్‌గా మరిన్ని సేవలందించాలని కోరారు. అనంతరం చైర్మన్ రాజేశంగౌడ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కందిగంటి రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews